నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం జూన్ 04, 2024 www.navatelangana.com

ఓట్ల లెక్కింపుకు మూడు అంచెల భద్రత ఏర్పాట్లు : కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ఎస్సీ పార్లమెంటు నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ప్రక్రియకు మూడంచెల భద్రత ఏర్పాటు చేసినమని జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి పి.ప్రావీణ్య తెలిపారు. సోమవారం ఏనుమాముల మార్కెట్ యార్డులో జరగనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాలను డీసీపీ రవీందర్, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, సంధ్యారాణి డిఆర్ఓ. శ్రీనివాస్‌లతో కలసి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కౌంటింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న ఆచరాత్మక మైన శిక్షణను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓట్లు లెక్కింపు సిబ్బంది, పోలీస్ బందోబస్తు మొత్తం 2500 మంది సిబ్బంది పోలింగ్ ప్రక్రియలో పాల్గొంటున్నట్లు తెలిపారు. 7 నియోజకవర్గాలకు లెక్కింపు ప్రక్రియ జరుగనున్నందున టేబుల్స్ ఏర్పాటు, సూపర్వైజర్లు, సహాయకులు, మైక్రో అబ్జర్వర్‌లు, ఇంచార్జిలకు నియోజకవర్గం వారిగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి రెండో విడత ర్యాండమేజేషన్ ద్వారా విధులు కేటాయించిన కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 4న ఉదయం 6 గంటలకు ఎన్నికల కౌంటింగ్ పరి శీలకుల సమక్షంలో తుది ర్యాన్డమైజేషన్ నిర్వహించి ఆయా కౌంటింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటా యిస్తామని కలెక్టర్ వివరించారు.

రాజకీయ పార్టీలకు చెందిన కౌంటింగ్ ఏజెంట్లకు గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నామని, గుర్తింపు కార్డులు లేని వ్యక్తుల ను గాని సిబ్బందిని కాని ఎట్టి పరిస్థితిల్లో కౌంటింగ్ సెంటర్ లోనికి అనుమతించమని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల కమిషనర్ రౌండ్ వారిగా ఎన్‌కోర్‌లో ఫలితాలు అప్లోడ్‌చేయు విధంగా చర్యలు ఎన్‌కోర్ సిబ్బందికి, ఐటి సిబ్బందికి శిక్షణ ఇచ్చి సన్నద్ధం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

కళాకారులకు సామాజిక చైతన్యమే ప్రధాన కర్తవ్యం

- ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ



నవతెలంగాణ-కాశిబుగ్గ

కళాకారులు తమ కళల ద్వారా ప్రజలను చైతన్య పరచడమే ప్రధాన కర్తవ్యంగా పని చేస్తారని ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ అన్నారు. సోమవారం ఉర్సుగుట్ట లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో రామ సురేందర్ భవన్‌లో వరంగల్ జిల్లా ప్రజానాట్య మండలి కమిటీ సమావేశం జానీ అధ్యక్షతన నిర్వహించగా నరసింహ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా కళాకారులు నిత్యం ప్రజల కోసం పనిచేస్తారని ప్రజల చైతన్యమే వారికి పరమావధిగా ఉంటుందన్నారు. సమాజంలో నేడు కులతత్వం మతతత్వం ప్రాంతీయతత్వం తో పాటు మూఢనమ్మకాలకు గురవుతుందని అన్నారు. అందుకని కళాకారులు నిత్యం ఒక లక్ష్యంతో పని చేయాలనుకున్నప్పుడు రాజకీయ చైతన్యం కూడా అవసరమని తెలిపారు. అందుకోసమే ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఈ నెల 7,8,9,10 తేదీలలో మహబూబాబాద్ లో జరిగే రాజకీయ శిక్షణ శిబిరాలను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులుసాంబరాజు యాదగిరి,వినోద్, వరంగల్ జిల్లా కార్యదర్శి వలదాసు దుర్గయ్య,రాజేష్, ఖన్నా, జీవన్, లావణ్య, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

ఈసీ నిబంధనల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఎన్నికల లెక్కింపు పరిశీలకులు స్వాగత్ రణబీర్‌చంద్



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల సంఘం నిబంధన మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల ఓట్ల లెక్కింపు పరిశీ లకులు బండారి స్వాగత్ అన్నారు.వరంగల్ ఎస్సీ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పకడ్బందీ ఏర్పాటు చేసినట్లు లోకసభ ఎన్ని కల ఓట్ల లెక్కింపుపరిశీలకులు బండారి స్వాగత్ రణబీర్‌చంద్ తెలిపారు. సోమవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు సాధారణ పరిశీలకురాలు వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, భూపాలపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లఓట్లు లెక్కింపు కేం ద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడు అసెంబ్లీ సెగ్మెంట్స్ వారిగా లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజ కవర్గానికి 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, మొత్తం124 టేబుళ్ల, 127 రౌండ్లులో లెక్కింపు చేయ నున్నారని ఆమె స్పష్టం చేశారు. నియోజకవర్గాల వారిగా లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని తెలిపా రు. సిసి కెమెరాలు నిఘా నేత్రాలు ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీచేశామని, గుర్తిం పు కార్డులు. లేని వ్యక్తులకు లోనికి అనుమతించరని అన్నారు.

లెక్కింపు కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ వస్తువులు తదితర వస్తువులకు అను మతి లేదన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలె క్టర్ లు రాధిక గుప్తా, సంధ్యారాణి, జిల్లా నోడల్ అధికారులు, తహసిల్దార్లు ఇక్బాల్, విజయ్, ఎన్ని కల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE II.ADDL. JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA
I.A.NO. 162 OF 2021
IN O.S.NO. 3241OF 2022

Between:-
1. Pulyala Krishna Reddy
2) Pulyala Manmohan@ Manmohan Reddy ...Petitioners/Plaintiffs.

And

1. Pulyala Hari @ Harinder Reddy
2. Aruri Giri
3. Usilla Dilip ...Respondents/Defendants.

To

R-3) Usilla Dilip, S/o Kumaraswamy, age: 33 years, Occu: Business, R/o H.No.4-03, Singaram (v), Wardhannapet (M), Warangal Rural district.

NOTICE

The plaintiffs filed the afore mentioned original suit against you and defendant Nos.1 and 2 for permanent injunction.The petitioners also filed I.A.No.162 of 2021 in the said suit for grant of ad interim injunction order, restraining you, your agents, and workmen, in any way interfering with their possession over schedule properties, i.e. i) The Mango Orchard raised in lands measuring Ac. 0-18 gts., 1-22 gts., and 1-04 gts.,[totally measuring Ac.3-04 gts.,] covered by Sy.Nos.55/C/1, 53/2 and 53/1/1, respectively [which are adjacent and contiguous with each other], situated at Tharalapally[V], Kazipet [M], Hanumakonda District, i.e. suit schedule A property belongs to petitioner No.1 and **ii)** The Mango Orchard raised in lands measuring Ac.0-05 gts., Ac. 0-06 gts., Ac.0-06 gts., Ac.1-06 gts, Ac. 1-07 gts, Ac.0-23 gts, Ac. 0-24, gts., and Ac.1-32 gts., [totally measuring Ac. 5-29 gts.,] covered by Sy.Nos.48/E, 50/2, 52/1, 51/1, 51, 50/1, 50, and 49A, respectively (which are adjacent and contiguous with each other], situated at Tharalapally[V], Kazipet [M], Hanumakonda District, i.e. suit schedule B property belongs to petitioner No.2, pending notice to you and other respondents. The said I.A.No.162 of 2021 and suit is posted on 3-7-2024 for your appearance.

Please take notice that, you shall appear either in person or through advocate on **3-7-2024 at 10:30 A.M** before the Hon'ble II.Addl.Junior Civil Judge, at Hanumakonda, failing which, the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT //
A. LAXMINARAYANA REDDY
Advocate
H.No.1-7-693, Subedari,
Hanamkonda,
Dated:2-6-2024 **Cell : 9866048606**

IN THE COURT OF THE II.ADDL. JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA
O.S.NO.3241 OF 2022

Between:-
1. Pulyala Krishna Reddy
2) Pulyala Manmohan @ Manmohan Reddy ...Plaintiffs.

And

1. Pulyala Hari @ Harinder Reddy
2. Aruri Giri
3. Usilla Dilip ...Defendants.

To,

D-3) Usilla Dilip, S/o Kumaraswamy, age: 33 years, Occu: Business, R/o H.No.4-03, Singaram (v), Wardhannapet (M), Warangal Rural district.

NOTICE

The plaintiffs filed the afore mentioned original suit against you and defendant Nos.1 and 2 for permanent injunction restraining you, your agents, and workmen, in any way interfering with their possession over schedule properties, i.e. i) The Mango Orchard raised in lands measuring Ac. 0-18 gts., 1-22 gts., and 1-04 gts.,, [totally measuring Ac.3-04 gts.,] covered by Sy.Nos. 55/C/1, 53/2 and 53/1/1, respectively [which are adjacent and contiguous with each other], situated at Tharalapally[V], Kazipet [M], Hanumakonda District, i.e. suit schedule A property belongs to plaintiff No.1 and ii) The Mango Orchard raised in lands measuring Ac.0-05 gts., Ac. 0-06 gts., Ac.0-06 gts., Ac.1-06 gts, Ac.1-07 gts, Ac.0-23 gts, Ac. 0-24, gts., and Ac.1-32 gts., (totally measuring Ac. 5-29 gts.,) covered by Sy.Nos.48/E, 50/2, 52/1, 51/1, 51, 50/1, 50, and 49A, respectively [which are adjacent and contiguous with each other), situated at Tharalapally[V], Kazipet[M], Hanumakonda District, i.e. suit schedule B property belongs to plaintiff No.2; and said original suit is posted on 3-7-2024 for your appearance.

Please take notice that, you shall appear either in person or through advocate on **3-7-2024 at 10:30 A.M** before the Hon'ble II.Addl.Junior Civil Judge, at Hanumakonda, failing which, the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT //
A. LAXMINARAYANA REDDY
Advocate
H.No.1-7-693, Subedari,
Hanamkonda.
Dated:2-6-2024 **Cell: 9866048606**

సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే ప్రత్యేక తెలంగాణ



- తెలంగాణ ఏర్పాటులో సోనియాగాంధీ పాత్ర కీలకం
- ప్రజల గొంతును పార్లమెంటులో వినిపించాం
- ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పార్లమెంట్లో పోరాడాం
- పదేళ్లలో తెలంగాణను నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్
- ఉద్యమకారులను సన్మానించడం అభినందనీయం
- రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం హనుమకొండ హంటర్‌రోడ్డులోని డీ కన్వెన్షన్‌హాల్‌లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తొలి, మలిదశ ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ, యశస్వినిరెడ్డి, కెఆర్ నాగరాజు, గడ్డం వివేక్‌లతో కలిసి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలోని అన్నికులాలు, మతాలు, అన్నివర్గాల ప్రజలు ఏకమై పోరాడితేనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులవుతున్న అమరులవుతున్న యువకులగాథను విని చలించిన కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. నూతనంగా ఏర్పాటైన తెలంగాణలో అధికారం చేపట్టిన కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణలోని వనరులను దోచుకుని రాష్ట్రాన్ని నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తెచ్చింది, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్‌పార్టీని అని ఉద్ఘాటించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తొలి మలిదశ ఉద్యమకారులను సన్మానించడం అభినందనీయమన్నారు. తెలంగాణలోని ప్రజలందరి గొంతుకై ప్రాణాలకు తెగించి పార్లమెంట్లో కొట్లాడామని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ తెలంగాణ పేరు చెప్పుకొని ఏనాడు రాజకీయాలు చేయలేదని అన్నారు.

అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాధన ఉద్యమంలో పాల్గొన్న తొలి, మలిదశ ఉద్యమకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లిస్వర్ణ, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, మధుయాష్కి, అంజనీ కుమార్ యాదవ్, సీతారాంనాయక్, సిరిసిల్ల రాజయ్య, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ పాపిరెడ్డి, కూరపాటి వెంకటనారాయణ, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రియాజ్, కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల రామకృష్ణ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బంక సరళసంపత్‌యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొల్లెపోగు రమేష్‌బాబు, శనిగరం వెంకటేష్, ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, ముప్పు మహేందర్, హింగే శ్రీకాంత్, అంబాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





నేడు పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు

- గెలుపుపై ఎవరి ధీమా వారిదే



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ (ఎస్సీ), మహబూబాబాద్ (ఎస్టీ) పార్లమెం టు నియోజకవర్గాల ఎన్నికల ఓట్ల లెక్కింపు మంగళవారం ఉదయం 8.00 గంటలకు ప్రారంభం కానుంది. మే 13న పోలింగ్ జరుగగా మంగళవారం వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం ఓట్ల లెక్కింపు వరంగల్ ఏనుమాముల మార్కెట్‌లో నిర్వహించనున్నారు.మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఓట్లలెక్కింపు సాంఘిక సంక్షేమ హైస్కూల్‌లో నిర్వహించనున్నారు. మూడంచెల భద్రతా వలయంలో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లకు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో వుంది. కౌంటింగ్ ముగిశాక విజయోత్సవ ర్యాలీలు, సభలకు అనుమతి లేదని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఇప్పటికే ప్రకటించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు గెలుపుపై ఎవరి ధీమాలో వారున్నారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రధానంగా మూడు పార్టీల మధ్యనే పోటీ వుండనుంది. ఎగ్జిట్ పోల్స్‌లో మాత్రం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే పోటీ వుండనున్నట్లు వెలువరించడం ఆసక్తికరంగా మారింది. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో ఇప్పటికే కాంగ్రెస్‌దే గెలుపు అన్న సంకేతాలు బహిర్గతమయ్యాయి. మోదీ హవా వుందని ఎగ్జిట్ పోల్స్‌లో పదేపదే ప్రసారం కావడంతో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ఆసక్తికరంగా మారింది.

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య, బిఆర్ఎస్ అభ్యర్థిగా డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్, బిజెపి అభ్యర్థిగా అరూరి రమేష్ బరిలో వున్నారు. ఈ ముగ్గురు అభ్యర్థులు పతాకస్థాయిలో ప్రచారం నిర్వహించారు. ప్రధాన పోటీ ఈ ముగ్గురి మధ్య వుంటుందని భావించినా, పోలింగ్ నాటికి ప్రధాన పోటీ కాంగ్రెస్, బిజెపిల మధ్యనే వుండే అవకాశ ముందని రాజకీయ పరిశీలకులు అంచనా వేశారు. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవ ర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోరిక బలరాంనాయక్, బిఆర్ఎస్ అభ్యర్థిగా, సిట్టింగ్ ఎంపి మాలోత్ కవిత, బిజెపి అభ్యర్థిగా అజ్మీరా సీతారాంనాయక్‌లు పోటీ చేశారు. ప్రధానంగా ఇక్కడ కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మధ్యనే పోటీవుండనుంది. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు సునాయసమని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లో గెలుపుపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు.

వరంగల్‌లో 18 రౌండ్లలో ఓట్ల లెక్కింపు

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి సంబంధించి 295 పోలింగ్ కేంద్రాలకుగాను 17 టేబుళ్లు, 18 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరుపునున్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం 296 పోలింగ్ కేంద్రాలకుగాను 17 టేబుళ్లు, 18 రౌండ్లు, పరకాల నియోజకవర్గానికి సంబంధించి 239 పోలింగ్ కేంద్రాలకుగాను 14 టేబుళ్లు, 18 రౌండ్లు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 244 పోలింగ్ కేంద్రాలకుగాను 14 టేబుళ్లు, 17 రౌండ్లు, వర్ధన్నపేట నియోజకవర్గానికిగాను 279 పోలింగ్ కేంద్రాలకుగాను 16 టేబుళ్లు, 18 రౌండ్లు, భూపాలపల్లి నియోజకవర్గానికిగాను 317 పోలింగ్ కేంద్రాలకుగాను 18 టేబుళ్ల 18 రౌండ్ల లెక్కింపు జరుపనున్నారు. ప్రతి టేబుల్‌కు ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఒకకౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ వుంటారు.

మైక్రో అబ్జర్వర్ కలిసి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రౌండ్ ప్రకారం రిజల్టు నమోదు చేయనున్నారు. పోస్టల్ బ్యాలట్ సంబంధించి ప్రత్యేక హాలులో ఓట్ల లెక్కింపు జరుగనుంది. హోమ్ ఓటింగ్, విధులలో వున్న సిబ్బంది సంబంధించిన ఓట్లను 14 టేబుల్స్ ద్వారా కౌంటింగ్ జరుగుతుం దని, ఒక టేబుల్‌కు ఒక సూపర్‌వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు, తహశిల్దార్‌స్థాయి ఎఆర్ఓ వుంటారు. 14 టేబుల్స్ సంబంధించి ఎఆర్‌ఓలు పర్యవేక్షించనున్నారు. ఎన్నికల సంఘంచే నియమించబడిన ఇద్దరు అబ్జర్వర్లు బండారి స్వాగత్ రణవీర్‌చంద్, రాజేశ్‌కుమార్ కౌంటింగ్ ప్రక్రియను పరిశీలిస్తారు. ప్రతి టేబుల్‌కు ఒక కౌంటింగ్ ఏజెంట్ వుంటారు.

మీడియా సెంటర్ ఏర్పాటు

ఏనుమాముల మార్కెట్‌లో మీడియా సెంటర్ ఏర్పాటు చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఎప్పటికప్పుడు రౌండ్ల వారీ సమాచారాన్ని మీడియా సెంటర్‌లో వెల్లడించనున్నారు. మీడియా ప్రతినిధులకు ఎన్నికల సంఘం ప్రత్యేక పాసులను జారీ చేసింది. ఓట్ల లెక్కింపు కేంద్రాలకు అనుమతి వున్న వారిని మాత్రమే పంపుతారు.

మహ-బాద్‌లో 14 టేబుల్స్‌పై ఓట్ల లెక్కింపు

మహబూబాబాద్ (ఎస్టీ) పార్లమెంటు నియోజకవర్గం ఓట్లలెక్కింపు మంగళవారం ఉదయం 8.00 గంటలకు మహబూబాబాద్ సోషల్ వెల్ఫేర్ హైస్కూల్‌లో నిర్వహించనున్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. ఒక్కో నియోజకవర్గానికి 14 టేబుల్స్‌ను ఏర్పాటు చేశారు. 440 మంది సిబ్బంది ఓట్ల లెక్కింపులో పాల్గొననున్నారు.

ర్యాలీలు, సభలకు నో పర్మిషన్ : వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

ఏనుమాముల మార్కెట్‌లో ఏర్పాటు చేసిన వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యాక విజయోత్సవ ర్యాలీలు, సభలకు అనుమతి లేదని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో వున్నందునా, అందరూ నియమ, నిబంధనల మేరకు నడుచుకోవాలన్నారు.

ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద నిర్వహించాల్సిన బందోబస్తుపై కమిషనరేట్‌లో పోలీసు కమిషనర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించి అధికారులకు తగు జాగ్రత్తలు వివరించారు.

వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీ.నాగయ్య



నవతెలంగాణ-నర్సంపేట

వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీ.నాగయ్య డిమాండ్ చేశారు. సోమవారం సంఘం కార్యాలయంలో వ్యకాస జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాగయ్య ముఖ్య అతిథిగా మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేశాయన్నారు. వ్యవసాయ కార్మికులకు అమలు చేయాల్సిన కనీసం వేతన చట్టాన్ని పదేండ్లగా నిర్లక్ష్యంగా వ్యవహించారన్నారు. ఉపాధి హామీ పనులు రోజుకు రూ. 300ల కూలి వేతనం ఇవ్వాలని కేంద్రం నిర్ణయించి అమలు చేయకుండా వదిలేశారన్నారు. ఉపాధి హామీ పథకంలో సమ్మర్ అలవెన్స్, పనిముట్లు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని నీరు గార్చిందన్నారు. పని ప్రదేశం వద్ద కనీసం నీటి సౌకర్యం కల్పించిన పాపాన పోలేదన్నారు.

ఎండ తీవ్రతకు అస్వస్తత పాలుకాకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వకపోవడం వల్ల ఈ వేసవి అనేక మంది కూలీలు వడ దెబ్బతో ఆసుపత్రి పాలయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా కేంద్రం నీరుగార్చుతుందన్నారు. వెంటనేకూలీల కనీసవేతన చట్టాన్ని సవరించాలన్నారు. రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువు సరుకులను పంపిణీ చేయాలని, రేషన్ కార్డు లేని వారికి తక్షణమే జారీ చేయాలన్నారు.వరంగల్ జిల్లాలో పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని వారందరికి పట్టాలివ్వాలన్నారు. పోడు భూములు సాగు చేసుకొంటున్న పేద రైతులకు అటవీ హక్కుల చట్ట ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు.

వ్యవసాయ కార్మికులకు రూ.5లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, కౌలు రైతులకు పంట రుణాలను, బీమా వంటి సౌకర్యం కల్పించాలన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సంఘం ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన పోరాటాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బోళ్ల సాంబయ్య, మొలుగూరి శారద, ఇస్లావత్ రవి, బస్కె మొగిళి, రుద్రారపు లక్ష్మీ, గంగాధరి వెంకటమ్మ, ఆవ మహేశ్వరి, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

మున్సిపల్ కమీషనర్ ఇ.జోనా



నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట పురపాలక సంఘం పరిధిలో రాబోయే వర్షాకాలం సందర్భంగా వార్డులలో వుండే సమస్యలను వెంటనే పరిష్కరించడం కోసం గాను రెండు బృందాలుగా ఏర్పాటు చేసి పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండాలని వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇ.జోనా సోమవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే పలు వార్డులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'మాస్టర్ మైండ్' యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నర్సంపేట

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న మాస్ట ర్ మైండ్ స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఏబీ ఎస్ఎఫ్, పీడీఎస్‌యు, డీవైఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్ సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం పాఠశాల ఎదుట సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు అల్వాల నరేష్, డీవై ఎఫ్ఐ పట్టణాధ్యక్షులు గడ్డమీద బాలకృష్ణ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్దు మాట్లాడుతూ మాంటిస్సోరి స్కూల్ పేరుతో అనుమతి ఉన్న పాఠశాలను మాస్టర్ మైండ్ స్కూల్‌గా మార్చేసి విద్యార్థులను ఆకట్టుకొనే విధంగా ఫ్లెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేసుకొని ప్రచారం చేసుకొంటూ విద్యార్థి తల్లిదండ్రులను మోసగిస్తుందని విమర్శించారు. అధికఫీజులు వసూళ్ల చేస్తున్నారని వారం రోజుల క్రితం ఎంఈవోకు వినతిపత్రం అందజేసినా స్పందించకపోవడం వి డ్డూ రంగా ఉందన్నారు. వెంటనే డీఈవో స్పందించి పాఠశాల యాజమా న్యంపై తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరు గుతున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా సోమవారం రంగశాయిపేటలోని పార్టీ కార్యాలయంలో వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ జాతీయ జెండా, పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది అమరుల త్యాగఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందన్నారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా కెసిఆర్ తన పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ చెరువు పక్కన గల బోడు వద్ద కొందరు వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్నారనే సమాచారం తో పర్వత గిరి పోలీసులు సోమవారం పేకాట స్థావరం పై దాడి చేశారు. ఈ క్రమం లో 4 గురు వ్యక్తులు సిరికొండ వీరస్వామి, అలకుంట్ల సంపత్, గొర్ల సుధాకర్, ముప్పిడి రామచందర్‌లను అదుపులోకి తీసుకున్నారు.మిగతా వ్యక్తులు శివరాత్రి రాజు, సంపంగి చిరంజీవి, మేకల అశోక్ పరారయ్యారు. వీరి వద్ద నుండి మొత్తం 6 ద్విచక్ర వాహనాలు, 4 మొబైల్ ఫోన్‌లు, పేకముక్కలు రూ.19760లు నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గుగులోత్ వెంకన్న తెలిపారు. ఈ దాడుల్లో ఎఎస్సై రవీందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, పెద్ద రాజు ,రమణ, చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి జరిమానా



నవతెలంగాణ-చెన్నారావుపేట

బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి జరిమానా విధించినట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ ఆర్. నరేష్‌రెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అడ్డబాటతండాకు చెందిన భూక్య కీమా అనే వ్యక్తి నాటు సారాయి తయారీ దారులకు బెల్లం పట్టికను పలుమార్లు సరఫరా చేస్తూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడినందున మండల తాసిల్దార్ ముందు చేయడం జరిగిందని అన్నారు. కాగా బెల్లం పట్టిక నేరాలకు పాల్పడుతూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడీనందున బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన అతనిపై రూ.50వేల జరిమానా విధించడమైనది అన్నారు.

ఎవరైనా బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

హంతకులే సంతాప సభ జరిపినట్లు ఉంది : మాజీ ఎమ్మెల్యే దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పరేడ్‌గ్రౌండ్‌లో, నేడు జిల్లాలో ఏనాడూ ఉద్యమంలో పాల్గొనని వారు ఉద్యమకారులను సన్మానిస్తున్నామని అంటున్నారని ఆ చర్యలను చూస్తేహంతకులే సంతాపసభ జరిపినట్లు ఉందని మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో ఉద్యమకా రులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులపైకి తుపాకి ఎత్తిన వారు ఉద్యమ నేలను పాలిస్తుండడం శోచనీయమన్నారు. తెలంగాణను వ్యతిరేకించిన వారే నేడు తెలంగాణ కోసం కొట్లాడిన బీఆర్ఎస్‌ను విమర్శిస్తుండడం విడ్డూరంగా ఉంది.10 ఏండ్లలో తెలంగాణను అన్నిరంగాల్లో అగ్రభాగాన నిలిపింది కేసీఆర్ ఉద్యమ కారులను కంటికి రెప్పలా కాపాడుకుంది బీఆర్ఎస్ ఉద్యమకారులను జైళ్లలోపెట్టిన, కేసుల పాలుచేసిన ఘన చరిత్ర కాంగ్రెస్‌ది. ఓరుగల్లు నాటి స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో అగ్రభాగన నిలిచింది నేడు మరలా ప్రభుత్వంపై పోరాడడానికి సిద్ధమవు తోంది. ఓరుగల్లు ఉనికిని, తెలంగాణ అస్తిత్వాన్ని ఓర్చుకోలేని వారు నేడు అధికారంలో ఉన్నారన్నారు. తెలంగాణ , ఓరుగల్లు చరిత్రను ప్రతిబింభించేలా నాడు కేసీఆర్ కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్‌ను రాష్ట్ర చిహ్నంలో పొందుపర్చారు.కానీ రేవంత్ రెడ్డి సర్కారు కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్‌ను రాష్ట్ర చిహ్నం నుంచి తొలగిస్తామంటున్నారు. ఒకవేళ కాంగ్రెస్ సర్కారు ఆ చర్యకు పాల్పడితే రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లాలో పెద్దెత్తున ఉద్యమిస్తాంప్రజల పక్షాన ప్రభుత్వంపై పోరాడుతాంఉద్యమాలు, పోరాటాలు, కేసులు కొత్తకావు జిల్లా మంత్రులు సీతక్క, కొండా సురేఖ గారు కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్‌ను రాష్ట్ర చిహ్నం నుంచి తొలగించకుండా, ఇక్కడి ప్రజల అభిప్రాయాలను ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి తెలపాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాశ్ , ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య , మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, నన్నపనేని నరేందర్, హనుమకొండ జెడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

10 నుండి ఆర్ట్స్ కళాశాలలో తరగతులు ప్రారంభం

నవతెలంగాణ-సుబేదారి

కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2024- 25 విద్యా సంవత్సరానికి గాను బీఏ, బీకాం ,బీఎస్సీ విద్యార్థులకు ఈనెల 10వ తేదీ నుండి మూడవ సెమిస్టర్, ఐదవ సెమిస్టర్ తరగతులు ప్రారంభం కానున్నట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. సుంకరి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తరగతులకు తప్పకుండా హాజరుకావాలని, అటెండెన్స్ లేని విద్యార్థులకు పరీక్షలకు అనుమతి ఇవ్వరని కాబట్టి విద్యార్థులు తరగతులకు తప్పనిసరి హాజరుకావాల ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు. ఈ మేరకు సోమవారం కళాశాలలో నిర్వహించిన విభాగాల అధిపతుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ప్రిన్సిపల్ వివరించారు.

ఫోటో జర్నలిస్టుకు గోకారపు శ్యాంకు సన్మానం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేపథ్యంలో ఫోటో జర్నలిస్టు గోకారపు శ్యామ్ నేను సైతం పోరాటంలో పాల్గొన్న సంద ర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం డీ కన్వెన్షన్ హాల్లో తెలంగాణ ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ సీతక్క పొన్నం ప్రభాకర్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ,నగర మేయర్ గుండు సుధారాణి రాష్ట్ర ప్రణాళిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య కలిసి చిరు సన్మానం అందుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉంది అన్నారు.

55వ డివిజన్‌లో హరీష్ రావు జన్మదిన వేడుకలు

హనుమకొండ చౌరస్తా : మాజీ మంత్రి వర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే ట్రబుల్ షఉటర్ తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని 55వ డివిజన్ భీమారం గ్రామంలో వర్ధన్నపేట బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంగాల విక్టరీ బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అటికం రవీందర్, ఎర్రగట్టుగుట్ట మాజీ చైర్మన్ చింతల లక్ష్మణ్,నాతి సమ్మయ్య, సంగాల సరోజన,చింతల రమేష్,బూర శ్రీధర్,ఉప్పు ప్రభాకర్, గడ్డం భగత్,జక్కుల శంతన్,చింతల అనిల్, కావాటి మంజుల, సరోజన, చింతల పుష్ప, కొడారి పూల, కావటి కవిత, చింతల మమత, దేవేంద్ర, సంగాల దీనమ్మ, సురేఖ, కలుపెల్లి ఈశ్వరమ్మ, సరోజన పాల్గొన్నారు.

పాలిసెట్‌లో ఎంజేబీపీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-శాయంపేట







మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుక బడిన తరగతుల గురుకుల పాఠశాల విద్యార్థులు 2023-24 తెలంగాణ పాలిసెట్ ఫలితాల్లో స్టేట్ ర్యాంకులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మోతే రాజకుమార్ తెలిపారు. ఎన్.రుషిక్ వర్మ 48వ ర్యాంక్ సాధించగా, ఎన్.జస్వంత్ 397 ర్యాంకు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ రాజకుమార్, ఉపాధ్యాయులు అభినందించారు. అదే విధంగా మండల కేంద్రంలోని నవోదయ హై స్కూల్ విద్యార్థి బి. వరుణ్ 6154 స్టేట్ ర్యాంక్ సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ మామిడి అనురాధ తెలిపారు. సోమవారం వరుణ్ ను పాఠశాల ప్రిన్సిపాల్ మామిడి పద్మ, డైరెక్టర్ అనురాధ, ఉపాధ్యాయులు అభినందించారు.

పీటీసీలో నేత్ర వైద్య శిబిరం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ప్రముఖ కంటి వైద్య ఆసుపత్రి శరత్ మాక్స్ విజన్ హను మకొండ వారి ఆధ్వ ర్యంలో సిటీపోలీస్ శిక్షణ కళాశాల వర ంగల్ (మడికొండ) లోని ఇండోర్, అవుట్డోర్ శిక్ష కులు గా పని చేస్తున్న సిబ్బందికి సోమ వారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ రాగ్యా నాయక్, అడిషనల్ డిసిపి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ రమణ బాబు, సిబ్బంది పాల్గొన్నారు

ఈ నెల 12లోపు యూనిఫాం అందించాలి

శాయంపేట : ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభ గడువులోగా స్కూల్ యూనిఫామ్‌లు వేగవంతంగా కుట్టి ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ కార్యాలయం సిఎంఓ కమ్యూనిటీ సమగ్ర శిక్షణ కేంద్రం మొబైల్లేషన్ అధికారి రాధ కుట్టు శిక్షణా కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. మండలంలోని పత్తిపాక గ్రామంలోని స్వయం సహాయక సంఘం యూనిఫాం కుట్టు శిక్షణ కేంద్రాన్ని సోమవారం ఆమె సందర్శించి యూనిఫాములను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో దుస్తులను కుట్టాలని, ఈనెల 5 లోగా యూనిఫామ్ లు కుట్టివేసి అందజేయాలని ఆదేశించారు.

జిటి బ్రేక్ పాయింటును ప్రారంభించిన ఎమ్మెల్యే

హనుమకొండ చౌరస్తా : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ భీమారం ప్రాంతానికి చెందిన సంగాల థామస్ నూతనంగా ఏర్పాటుచేసిన జిటి బ్రేక్ పాయింట్ ను వర్ధన్నపేట ఎమ్మె ల్యే కేఆర్ నాగ రాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనం తరం యాజమా న్యానికి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో గడ్డం శివ రాం ప్రసాద్, హరి బాబు, విక్టోరి బాబు, అటికం రవీందర్, పాల్గొన్నారు.

మాల్ ప్రాక్టీసు కేసులో 11 మంది అరెస్ట్..

హనుమకొండ చౌరస్తా : కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కాకతీయ యూనివర్సిటీలోని ఎగ్జామినేషన్ బ్రాంచ్‌లో వారం రోజుల కింద జరిగిన మాల్ ప్రాక్టీసుకు సంబంధించిన కేసులో సంబంధం ఉన్న 11 మంది ఔట్ సోర్సింగ్, దినసరి కూలిలను కేయూసి పోలీస్‌లు అరెస్ట్ చేసినట్లు కేయూ ఎస్ హెచ్ ఓ సంజీవ్ తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ ఎగ్జామ్ బ్రాంచ్‌లో కొన్నేండ్లుగా కొంతమంది అవుట్ సోర్సింగ్, దినసరి కూలిలుగా పని చేస్తున్నారు.అయితే వీరు కొందరు డిగ్రీ విద్యార్థులను కలిసి పరీక్ష అనంతరం జవాబు పత్రాలను ఎగ్జామ్ బ్రాంచ్‌లో సీలు వేసిన పత్రాలను బయటకు తీసుకువచ్చి విద్యార్థులకు ఇచ్చి ఎమిగిలిన జవాబులు రాసిన తర్వాత మళ్లి యథావిధిగా ఎగ్జామ్ బ్రాంచ్‌లో పెట్టి పాస్ చేయించేవారు. గత నెల 23న అందులో పని చేస్తున్న మాదాసి సునీల్, గడ్డం రాణా ప్రతాప్, నాసం శ్రీధర్ జవాబు పత్రాలను తీస్తుండగా సీసీటీవీలో రికార్డ్ కావడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై కేసు నమోదు చేసిన కేయూ పోలీసులు సమగ్ర దర్యాప్తు ప్రారంభించగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో పాటు వివిధ కాలేజీలకు చెందినా విద్యార్థులు ఉన్నట్టుగా తెలిసింది. దాంతో ఈ కేసుతో సంబంధం ఉన్న 11 మంది ఔట్ సోర్సింగ్, దినసరి కూలీలను ముందుగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. ఈ కేసులో యూనివర్సిటీ ఉద్యోగుల పాత్ర పైన అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. త్వరలో ఈ కేసుతో సంబంధం ఉన్న మిగిలిన అందరు వ్యక్తులను కూడా అరెస్ట్ చేస్తామని కాకతీయ యూనివర్సిటీ ఇన్‌స్పెక్టర్ సంజీవ్ తెలిపారు.

చేనేత సొసైటీ ఎన్నికలకు అధికారుల కసరత్తు !



- **నూలు విడుదల, వస్త్ర సేకరణ చేసే కార్మికుల జాబితా సేకరణ**
- **పని చేయని సంఘ సభ్యుల ఓట్లు గల్లంతే**
- **వివరాలు సేకరిస్తున్న చేనేత జౌళిశాఖ అధికారులు**

నవతెలంగాణ-శాయంపేట

బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేనేత సంఘాల ఎన్నికల జరిపించకుండా, ఆరేళ్ల నుండి ఇన్చార్జి పాలన చేపట్టడంతో చేనేత సొసైటీలు నిర్వీర్యం అయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే సొసైటీలకు ఎన్నికలు జరిపించాలనే యోచనతో ముందుకు సాగుతూ అందుకు సంబంధించిన కసరత్తు పనులను అధికారులతో చేపిస్తోంది. శాయంపేట గ్రామంలోని చేనేత సొసైటీనీ బాసాని కైలాసం 1961 లో పెద్దకొడపాక సొసైటీ నుండి వేరు చేసి శాయంపేటలో ఏర్పాటు చేశారు. 60 ఏళ్లలో దిన దినం అభివద్ధి చెంది జిల్లాలోని అతిపెద్ద సొసైటీగా ఏర్పడి, రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డులు దక్కించుకుంది. సొసైటీలో 584 సభ్యత్వాలు ఉండగా, కొందరు సభ్యులు మరణించగా ప్రస్తుతం 350 సభ్యత్వలతో కొనసాగుతుంది. 2013 లో జరిగిన ఎన్నికలలో కార్మిక ఫ్యానల్ విజయం సాధించి కొలువుదీరగా, ఎన్నికలు జరగకపోవడంతో ఆరేళ్ల నుండి ఇన్చార్జి పాలన కొనసాగిస్తున్నారు.

ఎన్నికలకు కసరత్తు ...

చేనేత సొసైటీలో ఎన్నికల కోసం అధికారులు వివరాలు సేకరిస్తూ కసరత్తు చేపడుతున్నారు. ఫైనాన్షియల్ ఏడాది ఏప్రిల్ 2023 నుండి మార్చి 2024 వరకు కార్మికులు నూలు విడుదల, వస్త్ర స్వీకరణ, యారన్ విడుదల చేసిన కార్మికుల వివరాలను అధికారులు సేకరించారు. ఈ సొసైటీలో కేవలం 51 మంది మాత్రమే పనిచేసే కార్మికులుగా జాబితాను అధికారులు తయారు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 6 నుండి 28 వరకు మత్స్య సొసైటీ, గహ నిర్మాణ సొసైటీ, కళ్ళు గీత సొసైటీ, డైరీ సొసైటీ, అర్బన్ సహకార బ్యాంకు, ప్లాటు ఓనర్స్ సొసైటీ, చేనేత సహకార సంఘాలకు ఎన్నికలను నిర్వహిస్తామని జిల్లా అదనపు సహకార ఎన్నికల బి. సంజీవరెడ్డి ఇటీవల ప్రకటన విడుదల చేశారు. చేనేత సొసైటీలో ఎన్నికల నిర్వహిస్తే కేవలం 51 మందికి మాత్రమే ఓటు హక్కు ఉంటుందా, సంఘ సభ్యులందరికీ ఓటు హక్కు ఉంటుందా అనే సందిగ్ధంలో సంఘ సభ్యులు కొట్టుమిట్టాడుతున్నారు. చేనేత జౌలి శాఖ అధికారులు ఇప్పటివరకు సొసైటీలకు ఎన్నికలపై ఎలాంటి వివరణలు, ఆదేశాలు జారీ చేయకపోవడంతో కార్మికులు అయోమయంలో పడిపోయారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకే సేకరణ చేపడుతున్నాం : రాఘవరావు ఏడి, చేనేత జౌళీశాఖ

చేనేత సొసైటీ ఎన్నికల కసరత్తు కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 2023 నుండి మార్చి 2024 వరకు సొసైటీలలో పనిచేస్తు నూలు విడుదల, వస్త్ర స్వీకరణ చేసిన కార్మికుల జాబితా సేకరిస్తున్నాం. సొసైటీ ఎన్నికలలో పని చేస్తున్న కార్మికులకు మాత్రమే ఓటు హక్కు ఉండవచ్చు. వీరితోపాటు చేనేత సొసైటీ పాలకవర్గ సభ్యులకు కూడా ఓటు హక్కు ఉంటుంది. ప్రభుత్వం నుండి పూర్తి ఆదేశాలు రాగానే వివరాలు వెల్లడిస్తాం.

ఆహార భద్రతలో అధికారుల నిర్లక్ష్యం



- **ప్రజల ప్రాణాలతో పాలకుల చెలగాటం**
- **ప్రమాదాలు జరిగితే తప్ప స్పందించని వైనం**
- **ఫుడ్ సేఫ్టీ అధికారుల స్పెషల్ డ్రైవ్‌లో తేటతెల్లం**

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆహార భద్రతలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆహార భద్రతలో అధికారుల నిర్లక్ష్యం కారణంగానే విషపూరితమైన ఆహార పదార్థాల విక్రయాలు మార్కెట్‌లో కొనసాగుతున్నాయనే ఆరోపణలున్నాయి. ప్రమాదాలు జరిగితే తప్ప స్పందించని అధికారులు, పాలకవర్గంపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు. ఇటీవల జరిగిన ఫుడ్ సేఫ్టీ దాడులలో తేటతెల్లమవుతున్న వైనం ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. ఎంతో కాలంగా హోటళ్లు, రెస్టారెంట్లు, కిరాణషాపులు, మాంస విక్రయ కేంద్రాలలో విషపూర్తిమైన ఆహారపదార్థాల క్రయవిక్రయాలు ప్రజలకు ప్రాణసంకటంగా మారుతున్నాయి. ఆయా షాపుల యజమానులు అధిక లాభాల కోసం ప్రజల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విషపూరితమైన ఆహార పదార్థాల విక్రయాలకు పాల్పడుతున్నట్లు ఫుడ్ సేఫ్టీ దాడుల్లోనే అధికారుల కళ్లు బైర్లుకమ్మే పరిస్థితికి దారితీసింది. ఇటీవల గత రెండు రోజులుగా ఫుడ్ సేఫ్టీ అధికారుల జరిపిన దాడులలో కండ్లు బైర్లు కమ్మే నిజాలు బహిర్గతమయ్యాయి.

వరంగల్ జిల్లాలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా జోనల్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి ఆధ్వర్యంలో వివిధ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ బందంతో కలిసి దాడులు నిర్వహించారు. వరంగల్ పట్టణంలోని అరణ్య, జంగల్ థీమ్ రెస్టారెంట్‌లోని రిఫ్రిజిరేటర్‌లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మెయింటేన్ చేయకపోవడం, ఫుడ్ గ్రేడ్ లేని ప్లాస్టిక్ కవర్లలో భారీగా మాంసపు ఉత్పత్తులను నిలువ చేసి, హానికర ప్రమాదకరమైన రంగులను కలిపిన పన్నీరు, తుప్పు పట్టిన వంట పాత్ర లను వంటలు తయారు చేయడానికి ఉపయోగించి ఫంగస్, బూజు పట్టిన కూరగాయలను గుర్తించడంతో హోటల్ యాజమాన్యం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని 26 కిలోల మాంసపు ఉత్పత్తులను ధ్వంసం చేసి నోటీసులు జారీ చేశారు. బస్టాండ్ సమీపంలోని శ్రేయ హోటల్‌లో తనిఖీ చేయగా కత్రిమ హానికరమైన రంగులను చికెన్ కబాబ్స్, తదితర మాంసపు ఉత్పత్తులకు, ఇతర ఆహార పదార్థాలలో కలిపి, అపరిశుభ్ర వాతావరణంలో ఆహారం తయారు చేసి అమ్ముతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాట మాడుతున్న సదరు హోటల్ యాజమాన్యంకు ఎఫ్ ఎస్ఎస్ చట్టానికి సంబంధించిన నోటీసులను జారీ చేశారు. అంతేకాకుండా సుమారు 11 కేజీల రంగు కలిపిన, బూజు పట్టిన చికెన్, ఫ్రిపేర్ ఫిష్ టిక్క, అపరిశుభ్ర వాతావరణంలో నిలువ ఉంచి, బొద్దింకలతో కూడిన ఇడ్లీ పిండి, బెల్లం, ధ్వంసం చేసి నోటీసులు అందజేయడం జరిగింది. అట్లాగే హన్మకొండ చౌరస్తాలోని అశోక హోటల్ (కాకతీయ హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్)ను తనిఖీ చేయగా హానికరమైన, కత్రిమ రంగులు కలిపిన ఆహారపదార్థాలను గుర్తించడంతో పాటు భారీగా రంగు డబ్బాలను, మళ్లీ మళ్లీ కాల్చిన రీ యూజుడ్ 10 లీటర్ల మంచి నూనెను, కాలం చెల్లిన కసూరి మేతి, ఎవరెస్టు చికెన్ మసాలాలు, కాల పరిమితి చెందిన సాస్ బాటిల్స్‌ను గుర్తించి ధ్వంసం చేశారు.

అనుమానిత కల్తీ ఆహార పదార్థాలైన బ్యాచ్ నెంబర్ మ్యానుఫ్యాక్చరింగ్ డేట్ లేకుండా స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన రూ.5,500 విలువగల 17 నూడుల్స్ ప్యాకెట్లను, 28 సోంపు ప్యాకెట్లను సీజ్ చేసి, శాంపుల్స్ తీసి ప్రయోగశాలకు తరలించడం జరిగింది. అలాగే ప్లాస్టిక్ కవర్లలో నిలువ ఉంచిన చికెన్ స్వాధీన పరుచుకుని, శాంపిల్ యొక్క రిజల్ట్ ఆధారంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడం జరిగినది. హోటల్ యాజమాన్యానికి ఇంప్రూవ్మెంట్ నోటీస్, ఎఫ్ఎస్ఎస్ఏఐ నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్‌లో హనుమకొండ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ వేణుగోపాల్, వరంగల్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కష్ణమూర్తి, మహబూబ్‌నగర్ జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మనోజ్ కుమార్, నల్గొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కట్నం వేధింపులతో వివాహిత బలవన్మరణం

నవతెలంగాణ-ధర్మసాగర్

అదనపుకట్నం తీసుకురావాలని భర్త, అత్త, మామలు పెట్టే వేధింపులు తాళలేక ఓ వివాహిత మహిళ గుర్తు తెలియనిమాత్రలు వేసుకుని బలవన్మరణానికి పాల్పడిన సంఘటన ధర్మసాగర్ మండలంలోని మడికొండ గ్రామంలో చోటు చేసుకుంది. సీఐ మహేందర్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ధర్మసాగర్ మండలంలోని సాయిపేట గ్రామానికి చెందిన వక్కల భద్రయ్య తన కుమార్తె సుప్రియ (30)ను మడికొండ గ్రామానికి చెందిన కొలిపాక రాజయ్య కుమారుడు రైల్వే ఉద్యోగి అయిన కొలిపాక రమేష్‌కు రూ.5 లక్షల నగదు, 8 తులాల బంగారం, ఇతర అన్ని లాంఛనాలతో 2013 సంవత్సరంలో ఘనంగా వివాహం జరిపించారు. పదేళ్ల వారి వైవాహిక జీవితంలో ఒక కుమారుడు కలిగాడు. ఈ క్రమంలో గత కొంతకాలంగా భర్త కొలిపాక రమేష్, అత్త కొలిపాక లచ్చమ్మ, మామ రాజయ్యలు మరింత అదనపు కట్నం తీసుకురావాలని నిత్యం శారీరకంగా, మానసికంగా వేధించసాగారు. దీంతో తల్లిదండ్రులను అదనపు కట్నం ఇవ్వమని ఒత్తిడి చేయలేక తీవ్ర మానసిక సంఘర్షణకు గురైన సుప్రియ ఈనెల 1న సాయిపేటలో స్వగృహంలో గుర్తుతెలియని మాత్రలు వేసుకుని అపస్మారక స్థితికి చేరుకుంది. దీంతో కుటుంబ సభ్యులు కాజీపేటలోని రైల్వే ఆసుపత్రికి తరలించగా శనివారం అర్ధరాత్రి మృతిచెందింది. మృతురాలి తండ్రి భద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

భర్తను కొట్టిచంపిన భార్య

నవతెలంగాణ-ధర్మసాగర్

మద్యంకు బానిసగా మారిన ఓ వ్యక్తి మత్తులో భార్యను చంపుతానని బెదిరించడంతో తీవ్ర భయాందోళనలకు గురైన మహిళ తానే భర్తను కర్రతో కొట్టిచంపిన సంఘటన శనివారం రాత్రి మండలంలోని క్యాతంపల్లిలో జరిగింది. సీఐ మహేందర్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని క్యాతంపల్లి గ్రామానికి చెందిన మొడెం రమేష్ (36) అనే వ్యక్తి ఎఫ్‌సీఐలో కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. పొద్దంతా కష్టపడి పని చేయగా వచ్చిన డబ్బులతో మద్యం సేవించి భార్య మొడెం స్వాతిని వేధించేవాడు. ఈ క్రమంలో ఈ నెల 1న రాత్రి 9.30 గంటల సమయంలో మద్యం చిత్తుగా సేవించిన రమేష్ ఇంటికి వచ్చి భార్య, పిల్లలు, అత్తను కొట్టిచంపుతానని బెదిరించడంతో భయాందోళనలకు గురైన కుటుంబ సభ్యులు వారి ఇంటి పక్కనే ఉన్న ఇసుక కుప్పపై తలదాచుకున్నారు. భర్త రమేష్ తనను, పిల్లలను చంపుతాడనే తీవ్ర మానసిక ఆందోళనకు గురైన స్వాతి తన తల్లి అటికం లక్ష్మీ సహకారంతో కర్రతో కొట్టిచంపినట్లు తెలిపారు. మృతుడి సోదరుడు వీరేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మిత్రుడు కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల గ్రామానికి చెందిన చెన్నూరి హరీష్ శంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న చిన్ననాటి మిత్రులు మిలీనియం గ్రూప్ సభ్యులు హరీష్ శంకర్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బలవంతులు రాజు, మిలీనియం చిట్టి అధ్యక్షుడు జిల్లెపల్లి రఘుపతి, కుండే మహేందర్ ,ఓదెల రాజు, న్యాతని శ్రీకాంత్ పాల్గొన్నారు.

సైబర్ వలలో దివ్యాంగుడు

ఎస్‌బీఐ అసిస్టెంట్ మేనేజర్‌ను అంటూ మోసం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని నగరంపల్లి గ్రామా నికి చెందిన దివ్యాంగుడు భూక్య హరిలాల్ సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకొని రూ.10వేల293లు పోగొట్టు కున్న సంఘటన గణపురం మండలంలో చోటుచేసుకుంది. బాధితుడు భూక్య హరిలాల్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలో సెల్ ఫోన్ రిపేర్ షాపు పెట్టుకుని కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. ఈ క్రమంలో ఆరు నెలల క్రితం ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు తీసుకున్నాడు. అందులో సుమారు రూ.50వేల వరకు బ్యాలెన్స్ ఉన్నాయి. సోమవారం అతనికి ఒక నెంబర్ నుంచి కాల్ వచ్చింది. ట్రూకాలర్‌లో ఎస్‌బీఐ అసిస్టెంట్ మేనేజర్ అని పడటంతో అతను కాల్ లిఫ్ట్ చేశాడు. క్రెడిట్ కార్డ్ ఆక్టివేషన్ చేయాలని చెప్పాడు. అతను చెప్పిన విషయాన్ని హరిలాల్ నమ్మలేదు. దీంతో సైబర్ నేరగాడు ఫేక్ ఐడీ కార్డును హరిలాల్ వాట్సాప్‌కు పంపించాడు. దీంతో హరిలాల్ ఆ వ్యక్తిని నమ్మాడు. అనంతరం హరిలాల్ సెల్ ఫోన్‌కు ఓటీపీ రావడంతో ఆ నేరగానికి తెలిపాడు. క్షణాల్లో హరిలాల్ అకౌంట్ నుంచి రూ.10,293 కట్ అయినట్లు మెసెజ్ వచ్చింది. ఆ సైబర్ కేటుగాడు హరిలాల్‌కు ఫోన్ చేశాడు. డబ్బులు కట్ అయిన విషయం అతడికి చెప్పాడు. క్రెడిట్ కార్డు అప్‌డేట్ చేస్తున్నామని బుకాయించాడు. మళ్లీ కాల్ చేసి రూ.30,000కు సంబంధించిన ఓటీపీ వచ్చింది చెప్పాలని కోరడంతో హరిలాల్ అనుమానం వచ్చి నిలదీశాడు. పోలీసులకు కంప్లైంట్ చేస్తున్నానని చెప్పడటంతో సైబర్ కేటుగాడు కాల్ కట్ చేశాడు. దీంతో హరిలాల్ ఆ ఫోన్‌కు కాల్ చేయగా ఫోన్‌స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో హరిలాల్ మోసపోయానని తెలుసుకొని లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.





కూరపాటి తేనీటి విందుకు రాష్ట్ర మంత్రులు

నవతెలంగాణ-సుబేదారి

ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణ ఆహ్వానం మేరకు హనుమకొండలోని ఆయన నివాసానికి రాష్ట్ర మంత్రులు దనసరి సీతక్క , పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ మధు యాష్కి, వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు విచ్చేసి తేనీటి విందును స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కల్వకుంట్ల కుటుంబ పాలనపై మొక్కవోని ధైర్యంతో ఉద్యమకారులను, ప్రజాస్వామ్యవాదులను ఒకే వేదిక మీదకి తీసుకొచ్చి, అనేక సభలు నిర్వహించి కల్వకుంట్ల ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు చేసిన పోరాటం అభినందనీయమని ప్రశంసించారు. వారి వెంట ఆచార్య వడ్డే రవీందర్, ఆచార్య గుగులోతు వీరన్న ,ఆచార్య రామ్ రెడ్డి, ఆచార్య కందకట్ల సుధాకర్ డాక్టర్ మల్లేశ్వర్, డాక్టర్ తిరుపతి,డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.

ఉపాధి పథకం ద్వారా 4.8 కోట్లు ఖర్చు

నవతెలంగాణ-కమలాపూర్

ఉపాధి హామీ పథకం ద్వారా మండల వ్యాప్తంగా 4.8 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని ఎస్ఆర్పి చెన్నకేశవులు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి గుండె.బాబు అధ్యక్షతన సామాజిక తనిఖీ సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం 2023 జనవరి నాటి నుండి మార్చి 31 2024 నాటికి మండలం వ్యాప్తంగా 4.8 కోట్ల రూపాయలను 335 పనులకు ఖర్చు చేసినట్లు తెలిపారు. మండల పరిషత్ అభివద్ధి అధికారి గుండె.బాబు మాట్లాడుతూ తప్పనిసరిగా సామాజిక తనిఖీ బందానికి కావలసిన రికార్డులన్నీ కూడా సకాలంలో అందజేయాలని అన్నారు. సామాజిక తనిఖీ బందానికి ప్రత్యేక అధికారులు, పంచాయతీ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది సహకరించాలని అధికారులను ఆదేశించారు.

విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతి

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని దేవీలాల్ తండాకు చెందిన రైతు ధరావత్ వెంకన్నకు చెందిన సుమారు రూ.80వేల విలువగల దుక్కిటెద్దు విద్యుత్‌షాక్‌తో సోమవారం మృతి చెందింది. ఈ విషయాన్ని విద్యుత్ అధికారులతో పాటు పైశువైద్యాధికారికి బాధితుడి తెలిపాడు.ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

పిడుగు పాటుకు గేదె మృతి

ఆదివారం రాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి పిడుగుపాటుతో పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన నరిశెట్టి రాజు చూడి గౌడి గేదె మతి చెందింది.సుమారు డెబ్బై వేల వరకు వుంటుందని,ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

డాక్టర్ వంగాల శాంతికృష్ణకు అభినందనలు

పర్వతగిరి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీ లోని అధ్యక్ష భవనమైన వైట్ హౌస్ ముందు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని చౌటపల్లిలో ఆవిర్భవించిన "బతుకమ్మ తల్లి వాస్తవ చరిత్రను,పండుగ ప్రత్యేకతను అమెరికా వాసుల కు గిన్నీస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత డా.ఆచార్య వంగాల శాంతి కష్ణ విలేకరులకు చరవాణి లో తెలిపారు. అలాగే బతుకమ్మ తల్లి మహా బంద నత్యం ద్వారా సాధించిన గిన్నీస్ వరల్డ్ రికార్డు ను ఈ సందర్భంగా అమెరికా వాసులు ఆయనను ప్రశంసించి అభినందనలు తెలిపారు.

మృతుని కుటుంబానికి చేయూత

పర్వతగిరి : మండలం లోని వడ్లకొండకు చెందిన బైరి సాయిమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే 50 కేజీల బియ్యం, ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టాపురం వెంకట్ రాజు, బైరి ఎల్లయ్య, సాయిలు, జయరా ములు, వెంకన్న, సత్యం, మహేష్, శిరంశెట్టి హరికష్ణ పాల్గొన్నారు.

ఆలయానికి మైక్ సెట్ విరాళం

హసన్‌పర్తి : మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి పూరోజు సత్యనారాయణ జ్ఞాపకార్థం రూ. 25వేల విలువైన మైక్ సెట్ ను విరాళంగా వారి కుటుంబ సభ్యులు పొన్నోజు శివప్రసాద్ కిన్నెర దంపతుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ డిఎఫ్ సీ హనుమకొండ జిల్లా బ్రాంచ్ మేనేజర్ పోన్నోజు శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారతీయ సంస్కతి సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రపంచ దేశాలకు భారతదేశ ఖ్యాతిని చాటిచెప్పాలని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజు, రవిచ్రచారి, కేధారి, శేఖర్, నరేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
మంగళవారం | జూన్ 4, 2024 | www.navatelangana.com

చిటకోడూరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలి

- ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణం చిడకోడూరు మధ్య వాగుపై బ్రిడ్జి నిర్మించాలని పలు గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మరిగడి, చౌడారం, చిటకోడూర్ తదితర గ్రామాల యువకులు, మహిళలు, ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిటకోడూర్ వాగు మీద బ్రిడ్జి నిర్మించాలని అన్నారు. గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు చీటకోడూర్ వాగు మీద ఉన్న కల్వర్టు ఒకవైపు కూలిపోయిందన్నారు. ఈ సంవత్సరం భారీ వర్షాలు పడితే కల్వర్టు కొట్టుకుపోయే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దారి గుండా 10 గ్రామాలకు చెందిన ప్రజలు రాకపోకలు సాగిస్తారని అన్నారు. అలాగే జనగామ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంకు వెళ్ళే ఏకైక దారి అని అన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిటకోడూర్ బ్రిడ్జి సాధన సమితి సభ్యులు యాసారపు కరుణాకర్, సలేంద్రీ కొమురయ్య, గోసుల శ్రీనివాస్, మౌనిక, రమేష్, కూరాకుల నాగరాజు, యాసారపు వెంకటేష్, ప్రవీణ్, రాజు, మధు, మునిగె రాజు, మన్నె కార్తీక్, నాగరాపు ప్రవీణ్, ముక్క విష్ణు తదితరులు పాల్గొన్నారు.





ప్రజాభవన్‌లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

- వాస్విక్ సేవలను అభినందించిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-బచ్చన్నపేట

మంత్రి సీతక్క సూచన మేరకు సోమవారం వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలేరావు ప్రజాభవన్‌లో ప్రజలు వారి సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమానికి వస్తుండడంతో వారి సౌకర్యార్థం దాహార్తిని తీర్చడానికి మంచి నీటి వాటర్ ప్లాంట్‌ను వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ మంత్రి సీతక్కతో కలిసి ప్రారంభించారు. మంత్రి సీతక్క సంతోషం వ్యక్తం చేస్తూ వాస్విక్ ఫౌండేషన్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. మీ సేవలు కొనసాగించాలని ఆకాంక్షిస్తూ నా వంతు సహాయ సహకారాలు మీకు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.



జీడి ప్రసాద్‌కు సీఎం అభినందనలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

హస్తకళా అవార్డు గ్రహీత, కాంగ్రెస్ నాయకులు, కడియం యువసేన స్టేషన్‌ఘనపూర్ మండల అధ్యక్షులు, పంచకళా ఆర్టిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జీడి ప్రసాద్‌ను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. తెలంగాణ అవతరణ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ వద్ద కాంగ్రెస్ అమలు చేస్తున్న ఆరుగ్యారెంటీల పథకాలు నచ్చి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటం రావి ఆకుపై పెయింటింగ్ వేసి గుర్తుగా సీఎంకు అందించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ రాధా కృష్ణన్, హస్తకళా అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, ఐఏఎస్ అలగు వర్షిణీ, మసూద్, లక్ష్మణ్, ఎండీ. ఖాసీమ్ పాల్గొన్నారు.





విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

- పాలకుర్తి, బచ్చన్నపేట ఎస్ఐలు

నవతెలంగాణ-పాలకుర్తి/బచ్చన్నపేట

పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం జరుపుకునే విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని పాలకుర్తి ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్, బచ్చన్నపేట ఎస్ఐ కంకల సతీష్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్‌తో పాటు వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు నేడు పార్లమెంటు ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించి ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఎనమాముల మార్కెట్లో నిర్వహించే ఓట్ల లెక్కింపు సందర్భంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎలాంటి ఊరేగింపులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, నిర్వహించేందుకు అనుమతులు లేవని, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని సూచించారు.



బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్దవంగర

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహించిన రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా మొదటి రోజు క్యాండిల్ ర్యాలీ, రెండవ రోజు జాతీయ జెండా ఆవిష్కరణ, మూడో రోజు సోమవారం తమ పార్టీ జెండాను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్య ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్ర సంక్షేమానికి కేసీఆర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. బంగారు తెలంగాణ కోసం ఆయన నిర్విరామంగా పనిచేశారని ప్రశంసించారు. అమలు కానీ హామీలిచ్చి గద్దెకెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుంపల సమ్మయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు రెడ్డబోయిన గంగాధర్, ఆరుట్ల వెంకట్ రెడ్డి, బానోత్ శ్రీను, మాజీ సర్పంచ్‌లు చింతల భాస్కర్, నూనవత్ బాలు, మాజీ ఉప సర్పంచులు మొర్రిగాడుదుల శ్రీనివాస్, శ్రీరాం, రాము, గద్దల వెంకన్న, లచ్చయ్య, సత్యనారాయణ, రమేష్, అనుదీప్, వెంకటేష్, చంద్రబోస్, యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత కేసీఆర్‌కు లేదు

నవతెలంగాణ-బయ్యారం

సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కు లేదని కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓట్లు వేసి తప్పు చేశారని అనడం అవివేకమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు. అమర వీరుల బలిదానాల వల్ల వచ్చిన తెలంగాణలో అమర వీరుల కుటుంబాలకు, ఉద్యమ కారులను విస్మరించిన ఘనుడు కేసీఆర్ అని విమర్శించారు.

గొల్లకురుమలకు నగదు బదిలీ చేయాలి

- జీఎంపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

మోటే దేవేందర్, సాదం రమేష్

నవతెలంగాణ-జనగామ

గొర్రెల కోసం డీడీలు తీసిన ప్రతి గొర్రెల కాపరులకు నగదు బదిలీ చేయాలని గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోటే దేవేందర్, సాదం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీఎంపీఎస్ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పశుసంవర్ధక శాఖ జిల్లా కార్యాలయంలో ఏడి నరసయ్యకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ కార్యక్రమం 2017లో ప్రారంభించి ముందు మూడు సంవత్సరాలలో రాష్ట్రంలోని గొల్లకూరుమల అందరికీ పూర్తిగా గొర్రెల పంపిణీ చేపట్టి కోటీశ్వర్లను చేస్తామని చెప్పి ఏడు సంవత్సరాల గడుస్తున్నా అది నెరవేరలేదన్నారు. గత



7 సంవత్సరాల నుండి గొర్రెలు పంపిణీలో అనేక అక్రమాలు జరిగాయని అన్నారు. ఈ విషయం దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం డీడీలు తీసిన వారందరికీ గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేస్తేనే గొల్లకూరుమలు ఇష్టం వచ్చిన గొర్రెలు కొనుగోలు చేసుకొని గొర్రెలను సాదుకొని వాటి ఉత్పత్తి పెంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జీగారి యాదగిరి, గుండా వెంకటయ్య, బుమాండ్ల కుమారస్వామి, గద్ద రాజు, ఏనుగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా..?

- సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్పందించి, సీపీఎం పార్టీగా అధికారులను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా...? అంటూ చిల్పూర్ సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు మండలంలో నెలకొన్న భూసమస్యలు, రైతుల ఇబ్బందులు, విద్యార్థులు అవస్థలు మాత్రం పట్టించుకోరూ... కానీ, ఓ రైతు తనకు అన్యాయం జరిగిందని, కేవలం చిన్నపాటి కుటుంబ సమస్య తలెత్తితే ఇదే అదనుగా భావించిన తన భార్య పేరిట ఉన్న భూమిని, ఎలాంటి భూ ఆధారిత పత్రాలు లేకుండానే, అప్పటికే గతంలో బ్యాంకు ఋణం ఉన్నప్పటికీ అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని తక్షణమే ఆరిజిస్ట్రేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బాధితుడు బోళ్ళ రాజ్ కుమార్ అనే రైతు పురుగు మందు డబ్బాతో నిరసన వ్యక్తం చేస్తే పోలీసుల చొరవతో సదరు తహసీల్దార్ రెండు రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తానని చెప్పి, మరచి తన విధులకు ఆటంకం కలిగించినట్లు తనపై అక్రమ కేసులు నమోదు చేశారని అన్నారు. తాను రెవెన్యూ కార్యాలయానికి వేరే స్వంత పనికి రాగా, రైతు కుటుంబం చేస్తున్న ఆందోళన పార్టీ పరంగా ప్రశ్నించి, సమస్య పరిష్కారం చేయాలని కోరగా, పోలీసుల సమక్షంలోనే సదరు తహసీల్దార్ రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని చెప్పడంతో గొడవ సద్దుమణిగింది. కానీ ప్రస్తుతం అకారణంగా తనపై అక్రమంగా పెట్టిన కేసును ప్రశ్నిస్తున్నందునే వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. 6న జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో మండల పరిధిలోని గ్రామాల ప్రజలు తమకు రెవెన్యూ పరమైన ఏ సమస్య తలెత్తినా, తగిన ఋజువులతో సమావేశానికి హాజరు కావాలని, సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని, పై అధికారులను కలిసి జరుగుతున్న అవినీతి, అక్రమాలపై నిలబడి పోరాడతామని హెచ్చరించారు.



నువ్వా..? నేనా..?

- 'కారు'కు మూడో స్థానమేనా..?
- నేడు తేలనున్న రాజకీయ పార్టీల భవితవ్యం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఇటీవల జరిగిన లోక్‌సభ సాధారణ ఎన్నికలలోనూ, రాష్ట్ర శాసనమండలి ఉప ఎన్నికలలోను పోటీలో నిలిచిన రాజకీయ పార్టీల నేతల భవితవ్యం నేడు తేలనుంది. జనగామ జిల్లాతో సంబంధం ఉన్న వరంగల్ లోక్‌సభ ఎన్నికల లెక్కింపు వరంగల్లోనూ, భువనగిరి లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోనూ, శాసనమండలి ఓట్ల లెక్కింపు జిల్లా కేంద్రంలో ఉదయం 8 గంటలకే ప్రారంభం కానుంది. ఆయా ఎన్నికల ఫలితాల కోసం జిల్లా ప్రజలంతా అత్యంత ఉత్కంఠతతో ఎదురుచూస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కొంత ఆలస్యంగా అందినప్పటికిని, శాసనమండలి ఫలితాలు మాత్రం తొందరగానే బహిర్గతం కానున్నాయి. జనగామ జిల్లాలోని జనగామ నియోజకవర్గ భువనగిరి లోక్‌సభ పరిధిలోనూ, పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్ శాసనసభ నియోజకవర్గాలు వరంగల్ లోకసభ పరిధిలో ఉన్నాయి. రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లో కూడా రాజకీయ పరిస్థితులు వేరువేరుగా కనిపిస్తున్నాయి. రెండు నియోజకవర్గాల్లోనూ కారు గుర్తుకు మూడో స్థానమే లభించే అవకాశాలున్నాయి. ఇక జాతీయ పార్టీలైన భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ రెండు నువ్వా..? నేనా..? అన్నట్లుగా ఎన్నికల రణరంగంలో కాలు దువ్వుతున్నాయి. పార్టీల తరఫున పోటీలో ఉన్న ఆయా వ్యక్తుల వ్యక్తిగత ప్రతిష్ట, చరిష్మాతోపాటు పార్టీల మేనిఫెస్టో అభ్యర్థుల గెలుపుకు ఏ పాటి ఊతమిస్తాయో..? మధ్యాహ్నానికల్లా తెలిసిపోనుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి దాదాపు పది సంవత్సరాల పాటు ప్రతి ఎన్నికల్లో ఓ వెలుగు వెలిగిన బీఆర్ఎస్ ఇంత తొందరలో మూడో స్థానంతో సరిపెట్టుకుంటుండడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారుతుందా..?!

భువనగిరి లోక్‌సభ...

భువనగిరి లోక్‌సభ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి కిరణ్ కుమార్ రెడ్డి, బీజేపీ నుండి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్‌ల మధ్య పోటీ ప్రధానంగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. మాజీ ఎంపీగా నియోజకవర్గంలో నరసయ్య గౌడ్‌కు కొంత పరిచయం ఉంది, కిరణ్‌కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కలిసి వస్తుందని భావిస్తున్నారు. ఇక్కడ అన్ని పార్టీలు కూడా ఉన్నంతలో తృణమో, ఫణమో చెల్లించి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు బహిరంగంగానే చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఆ విషయము గెలుపు, ఓటములను అంతగా ప్రభావితం చేయకపోవచ్చు.

రసవత్తరంగా వరంగల్ లోకసభ...

వరంగల్ లోక సభ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ మంత్రి కడియం శ్రీహరి కూతురు డాక్టర్ కడియం కావ్య, భారతీయ జనతా పార్టీ నుండి మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్‌లు, బీఆర్ఎస్ తరఫున హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ కుమార్ ప్రధానంగా పోటీలో నిలిచారు. ఇక్కడ రాజకీయం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత రసవత్తరంగా మారింది. అప్పటివరకు బీఆర్ఎస్ పార్టీలో ఉన్న కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు పార్టీ లోక్‌సభ టికెట్లు కేటాయించింది. ఇక నామినేషన్ వేయడమే తరువాయి అనుకుంటున్న సమయంలో ఆయన కూతురుతో కలిసి ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అయ్యారు. ప్రారంభంలో కడియం శ్రీహరి కుటుంబం పార్టీలోకి రావడం పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు కొంత మంది కినుక వహించినప్పటికీ క్రమంగా అంతా సర్దుకుందని చెబుతున్న అంశం ఏ మేరకు సత్ఫలితాన్నిస్తుందో..?! వేచిచూడాల్సిందే..! ఈ నియోజకవర్గంలో కూడా రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరంగానే చేశారు. ఈ విషయంలో ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ కూడా జాతీయ పార్టీలతో సమానంగా పోటీ పడింది. ఏది ఏమైనా రాజకీయ పార్టీల భవితవ్యంతో పాటు పోటీలో నిలిచిన అభ్యర్థుల రాజకీయ భవిష్యత్తు ఎటువైపో తేలిపోతుంది.



మూడు టన్నుల నల్ల బెల్లం పట్టివేత

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని వెల్లికట్టే, నాంచారి మడూర్ గ్రామాల మధ్య మూడు టన్నుల నల్ల బెల్లం, 1.5 క్వింటాల పట్టిక, ఐదు లీటర్ల లిక్కర్ పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఎస్సై తిరుపతి తెలిపారు. సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని నాంచారి మడూర్, వెల్లికట్టే గ్రామాల మధ్య ముందస్తు సమాచారం మేరకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేస్తుండగా టాటా ఏసీ వాహనంలో బీదర్ నుండి కేసముద్రం మండలంకు తరలిస్తున్న నల్లబెల్లాన్ని స్వాధీనపరచుకొని నిందితుడు మినుకుంట్ల నరేష్ వద్ద ఒక మొబైల్ ఫోను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ మూడు లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. గుడుంబా రహిత మండలంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని, అక్రమరవాణా చేస్తున్న వారిపైన చర్యలు తీసుకుంటామని, రెండు నెలల్లో ఇప్పటికే 265 కేసులు పెట్టామని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

రుణ మాఫీ చేయాలని బ్యాంకు ఎదుట అందోళన

నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రూపాయల రుణా మాఫీ ఏకకాలంలో చేసి కొత్త రుణాలు అందించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టె బోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు రుణాలు మాఫీ చేయాలని సీపీఐ, రైతు సంఘం అధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో గ్రామీణ వికాస్ బ్యాంక్ ఎదుట సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పంటల పెట్టుబడికి గతంలో తీసుకున్న రుణాలకు అధికంగా వడ్డీలు పడి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, మరలా వ్యవసాయ సీజన్ సమీపించడంతో పంటల పెట్టుబడికి చేతులలో డబ్బులు లేక రైతులు ప్రభుత్వం మాఫీ చేస్తుందనే ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు. బ్యాంకులలో కొత్త రుణాలు మంజూరు చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారస్థుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారని అందోళన వ్యక్తం చేశారు. వెంటనే రైతులకు కొత్త రుణాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం బ్యాంకు అధికారులకు ఆదేశాలు జారీ చేయాలనే డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని బ్యాంక్ మేనేజర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, ఆర్.రమేష్, డి. వీరన్న, జి.బీమ్లా, కృష్ణయ్య, నగేష్, ఉపేందర్ రెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.





చుక్క రామయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రముఖ విద్యావేత్త, ఐఐటి పితామహుడు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ చుక్క రామయ్యను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సోమవారం హైదరాబాదులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని, వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు డాక్టర్ చుక్క రామయ్య ఐఐటి వ్యవస్థకు పునాది రాయి వేసి విద్యావేత్తలకు స్ఫూర్తిగా నిలిచాడని తెలిపారు. డాక్టర్ చుక్కారామయ్య పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామంలో అనేకమంది విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడని తెలిపారు. చుక్క రామయ్యను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. సుమారు 99సంవత్సరాలు ఉన్న చుక్కారామయ్య విద్యాభివృద్ధిపై ఆలోచించడం అభినందనీయమని, మరింత ఆరోగ్యంగా ఉండాలని, చుక్కా రామయ్య ప్రజలకు సేవ చేసేందుకు ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం గర్వకారణం అన్నారు.



ఉద్యమకారులకు సన్మానం

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో స్థానిక వర్తక సంఘంలో మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులను సోమవారం శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు గుగులోత్ శ్రీను మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో సందర్భంగా ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చడానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్‌ల దృష్టికి తీసుకువెళ్లి సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఇచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు గుగులోతు సక్రు, తోడేటి శ్రీను, గిన్నారపు మురళి తారక రామారావు, రూపన్ శంకర్, జంపాల వెంకన్నకోల కుమార్‌గౌడ్, కె.జగదీష్, ఆర్.ప్రశాంత్, ఓంకార్, జహంగీర్, విద్యాసాగర్, యాకూబ్ పాషా, వజ్రం, ఇమ్రాన్, కోటేష్, రవి, సురేందర్, వీరస్వామి, శ్రీను, మల్లి బాబు, వెంకట్, సర్వర్ భేగ్, జానీలను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎ. మాణిక్యరావు, జి.నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



విత్తన వ్యాపారస్తులు నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-గార్ల

విత్తన వ్యాపారస్తులు వ్యవసాయ శాఖ అనుమతి పొందిన బ్రాండెడ్ విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని, విత్తన వ్యాపారంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కె.రామారావు, ఎస్సై ఎస్.జీనత్ కుమార్‌లు అన్నారు. రానున్న వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని స్థానిక వర్తక సంఘం భవనంలో సోమవారం మండలంలోని విత్తన వ్యాపారస్తులకు క్రయ విక్రయాలపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలు అమ్మిన వెంటనే బిల్లుపై లాట్ నెంబర్, ఇన్ వాయిస్ నెంబర్, రైతు ఫోన్ నెంబర్, విత్తన రకం తదితర వివరాలతో ఇచ్చి రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. గడువు ముగిసిన విత్తనాలు రైతులకు అమ్మినా, షాపులలో నిల్వ ఉంచిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. షాపులలో ధరల సూచిక, విత్తన నిల్వలు తదితర వివరాలు బోర్డుపై రాయాలని సూచించారు. రైతులు విత్తన కొనుగోలు బిల్లులను జాగ్రత్తగా దాచు కోవాలని చెప్పారు. విత్తనాలలో హెచ్‌టి ప్రత్తి రకం విత్తనాలకు ప్రభుత్వ అనుమతి లేదని రైతులు, వ్యాపారస్తులు గమనించాలని అన్నారు. ఈ సమావేశంలో విత్తన వ్యాపారస్తుల సంఘం మండలాధ్యక్షుడు లింగాల ఉమేష్, మండల విత్తన వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

SUMMONS FOR SETTLEMENTS OF ISSUES

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JANGAON

O.S.NO. 44 OF 2019

Between :-
Banda Sunitha ...Plaintiff
And
Devara Suguna and others ...Defendants

To
D3: Jalli Komalatha W/o, Naresh, Aged: 31 Years,Occ:Housewife. R/o: Chowduru (V), Devarupula (M), Jangaon (D).
D4: Jogu Sandhya, W/o: Ramu, Aged: 28 Years, Oce: Housewife, R/o:Singarajupalli(V),Devurupula (M), Jangaon (D).
D5: Aila Maheshwari D/o. Veera Swamy, Aged: 26 Years, Occ: Housewife,R/o:Cheetur (VI) Lingala ghanpur (M), Jangaun (D).
D6: Aila Akhila D/o, Veera Swamy, Aged: 24 Years,Occ:Housewife, R/o: Cheetur (V), Lingalaghanpur (M), Jangaon (D)

Whereas, the above named Plaintiffs has filed a suit for partition against you. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed on the 25th June 2024 at 10-30 AM to answer the claim, failing which the suid suit will be heard and determined Ex-parte.

Given under my hand and seal of Court this 6th May, 2024

//BY ORDER OF THE COURT//
NIMMA RAM MOHAN REDDY
ADVOCATE
JANGAON TOWN & DIST
Cell No. 9440571711

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్య

- కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ బంటు కవిరాజు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, అందులోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బంటు కవిరాజు అన్నారు. సోమవారం వివిధ గ్రామాలలో కళాశాల అడ్మిషన్ల ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ ఇంగ్లీష్, తెలుగు మీడియం, సిఇసి, హెచ్ఇసితో పాటు ఒకేషనల్ డైరీ, సెరికల్చర్, ఈఈటి వివిధ కోర్సులలో ఈ కళాశాలలో అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో చేరిన వారికి కోసం అడ్మిషన్ ఫీజు లేదని, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, అందరికి స్కాలర్ షిప్, బస్ పాస్ సౌకర్యం కలదని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్, అధ్యాపకులు శ్రీనివాస్, నాగేశ్వరరావు, మహేందర్, సతీష్, యాకన్న, సుభాష్ అధ్యాపకేతర బృందం గౌరీ, లక్ష్మణ్, మంగమ్మ రమ తదితరులు పాల్గొన్నారు.





కబడ్డీ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా గాడిపల్లి సతీష్, తోట సురేష్ ఎన్నికయ్యారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ సమావేశం జిల్లా కేంద్రంలో రెడ్డి బజారులోని పేరాల కట్టయ్య ఫంక్షన్ హాల్‌లో జరిగింది. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే.జగదీశ్వర్ యాదవ్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ జంగం సిద్దార్థ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమక్షంలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గాడిపెల్లి సతీష్, ఉపాధ్యక్షులుగా మట్ట సైదులు, ప్రధాన కార్యదర్శిగా తోట సురేష్, కోశాధికారిగా జలగం నరేందర్ గౌడ్, గౌరవ సలహాదారులుగా డివై. గిరిలను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కు నూతన కార్యవర్గం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మండల స్థాయి కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, మాజీ క్రీడాకారులు, క్రీడా ఉద్యోగులు, క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



తక్షణమే భూధాన్ భూమిని నిరుపేదలకు పంచాలి

- సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ (అఖిలభారత రైతు కూలీ సంఘం) మానుకోట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని భూదాన్ భూమిని తక్షణమే నిరుపేదలకు పంచాలని తహసీల్దార్ కార్యాలయంలోని అధికారులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు ఎడ్ల మల్లన్న మాట్లాడుతూ మండలంలోని 170 సర్వే నెంబర్‌లో వెలసి ఉన్న భూధాన్ భూమిని మొగిలి వీరయ్య, రామచంద్రులు దురాక్రమనకు పాల్పడి అట్టి భూమిని నాటి అధికారులను మచ్చిగా చేసుకుని కొనుగోలు చేసి నాటినుండి నేటి వరకు భూదాన్ భూములను ఆక్రమించుకున్నారని, నిరుపేదలైన భూమిలేని కౌలు రైతులకు సేద్యం చేసేందుకు అట్టి భూమిని పంచాలని డిమాండ్ చేశారు.

మానుకోట విద్యార్థికి స్టేట్ ర్యాంక్

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ పాలిటెక్నిక్ పరీక్షా ఫలితాల్లో మానుకోట విద్యార్థి ముత్యాల పార్థసారథి గణిత శాస్త్ర విభాగంలో స్టేట్ 5వ ర్యాంక్ సాధించారు. స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో చదివిన పార్థసారథిని పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి మధు, కాంగ్రెస్ జిల్లా నాయకులు శంతన్ రామరాజు, కృష్ణమూర్తి, తెలంగాణ ఉద్యమ ఫోరం నాయకులు నారాయణ్ సింగ్ తదితరులు అభినందించారు.



విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి

నవతెలంగాణ-మరిపెడ

విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జి ల్లా మరిపెడ మండలం చింతల గడ్డ తండ గ్రామపంచాయతీ పరిధిలో రేఖ్య తండా గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఆవు యజమాని బానోతు రవి తెలిపిన వివరాల ప్రకారం మేతకు వెళ్లిగా ట్రాన్స్ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండడం వలన విద్యుత్‌షాక్‌తో ఆవు మృతి చెందినట్లు తెలిపారు. గేదె విలువ సుమారు రూ.30 వేలు ఉంటుందని, ప్రభుత్వం తనకు తగిన న్యాయం చేయాలని, విద్యుత్ అధికారులు ఆదుకోవాలని రైతు కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన గుగులోతు రవి అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఉగ్గంపల్లి ట్రాక్టర్ యూనియన్ సభ్యులు సోమవారం రవి కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు దాసరి రాజు, సాయి, యాకన్న, సురేష్, గంగరాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.



'కారం' మిల్లుకు వ్యతిరేకంగా న్యాయ పోరాటం

- శివాలయంలో యువకుల నిర్ణయం...

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన విద్యా వేర్సల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కారం మిల్లు వల్ల వాయు కాలుష్యం, కారం ఘాటుతో ప్రజలకు హాని కలిగించే ఈ ఫ్యాక్టరీ మాకొద్దు అంటూ గ్రామస్తులు ఆందోళన కొనసాగిస్తున్నారు. సోమవారం మరిపెడ శివాలయంలో ఏర్పాటు చేసిన యువకుల సమావేశంలో ఈ నిర్ణయానికి వచ్చారు. గత 5 రోజుల నుండి మిల్లును నడవనీయకుండా పహారా కాస్తు యువకులు శాంతియుత పోరాటాన్ని సాగిసున్నారు. ఈ పోరాటాన్ని మరింత ఉధృతంగా కొనసాగించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. స్థానికంగా మిల్లు నడువనీయకుండా అడ్డుకుంటూనే అవసరమైతే కోర్టు ద్వారా న్యాయ పోరాటానికి సిద్ధం కావాలని దానికి తగిన ప్రణాళికను తయారు చేస్తున్నట్లు యువకులు సమావేశంలో వివరించారు. పోరాట సాధన కమిటీ రూపకల్పన చేయటానికి శివాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ గ్రామ యువకులు తెలిపారు. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో ఫ్యాక్టరీ ఏర్పాటు చేసినందుకు స్థానిక యువకులకు 40 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని, కంపెనీ బడ్జెట్‌లో పట్టణ



అభివృద్ధికి 20 శాతం నిధులు కేటాయించాలని, వివిధ సేవకార్యక్రమాలలో కంపెని సహకారంతో నిర్వహించాలని, నిబంధనలు ఉన్నప్పటికీ కంపెనీ యజమాన్యం ఇలాంటివి ఏమీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా గత ఏడు సంవత్సరాల నుండి కంపెనీని కొనసాగిస్తున్నారని యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా మిల్లు ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేవని తెలియజేయటానికి స్థానిక రెడ్డి ఫంక్షన్ హాలులో విద్య వెర్సల్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఛాయ



చిత్రం ద్వారా డెమో ప్రదర్శించడానికి ఏర్పాటు చేశారు. అంతకుముందు డప్పుతో దండోరా వేయించిన కంపెనీ యాజమాన్యం, హాజరైన ప్రజలు వారి ప్రదర్శనను వారు చెప్పినవన్నీ కంపెనీకి అనుకూలంగా ఉన్నాయని, ప్రజలకు మేలు చేసే పరిస్థితి లేదని, ఆ ప్రదర్శనను వినకుండా మధ్యలోనే బహిష్కరించి పట్టణవాసులు బయటకు వచ్చారు. అంతేగాక వారందరి కోసం ఏర్పాటు చేసిన భోజనాలు బహిష్కరించి యువకులు, గ్రామస్తులు అక్కడి నుండి వెళ్లిపోయారు.

దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా..?

- చోద్యం చూస్తున్న అధికారులు

నవతెలంగాణ-మరిపెడ

మండలంలో పలు గ్రామాలలో ప్రభుత్వ భూములను కొంతమంది పెత్తందారులు, భూస్వాములు దర్జాగా కబ్జాలు చేస్తున్నట్లు సమాచారం. గుండెపుడి గ్రామంలో 430 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిలో నిర్మించిన చెక్ డాంను అప్పనంగా ఆక్రమించుకొని దానిని ధ్వంసం చేయాలని ప్రయత్నం చేస్తున్న సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గుండెపూడి, బురహాన్‌పురం, మరిపెడ, గిరిపురం, తాళ్లఉకల్ శివార్ మధ్యలో సుమారు 1200 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా ఆ భూమిని కొంతమంది భూ కబ్జాదారులు అన్యాక్రాంతానికి గురి చేసినట్లు చర్చ జరుగుతుంది. ఇప్పుడు అది కేవలం 9 ఎకరాలే ఉన్నట్లు తెలుస్తుంది. గౌతమ్ కలెక్టర్ ఉన్న కాలంలో ఆ భూములను గుర్తించి బోర్డు ఏర్పాటు చేయగా, నేడు ఆ బోర్డులు లేకుండా తొలగించారని విమర్శలు వస్తున్నాయి. రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేసిన భూముల సైతం మాయం చేస్తున్నారు. ఇదే అదునుగా భావించిన కొంతమంది అక్రమణ దారులు మట్టి, మాఫియా ఇక్కడి మట్టిని అక్రమ తవ్వకాలకు పాల్పడుతూ మట్టిని ఖమ్మంకు టిప్పర్ల ద్వారా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయా గ్రామాల యువకులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఇదే సందర్భంలో ఆయా గ్రామాల ప్రజలు అధికారులకు సమాచారం ఇచ్చినా గ్రా



మాల మధ్య పంచాయతీ పెట్టి పోయారే తప్ప కబ్జా గురైన భూములను వెలికి తీసి స్వాధీనపర్చుకోలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుండెపూడి తదితర ప్రాంతాలలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని వెలికితిసి స్వాధీనపర్చుకోవాలని అధికారులను ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. లేనియెడల భూమిలేని నిరుపేదలు ఆ భూములను ఆక్రమించుకుంటారని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాణాల రాజన్న తెలిపారు.

నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టాలి

- ఏఐకేఎంఎస్ తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు ఊడుగుల లింగన్న

నవతెలంగాణ-దంతాలపల్లి

నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టాలని కోరుతూ మండల తహసీల్దార్ శ్రీనివాసరావుకు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు ఊడుగుల లింగన్న మాట్లాడుతూ తొలకరి సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతాంగం వ్యవసాయ పనులు మొదలుపెట్టడానికి సమాయత్తమవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో రైతాంగానికి 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రకటించినప్పటికీ ఇంతవరకు అమలు చేయలేదు. వెంటనే రుణమాఫీని ప్రకటించి కొత్తగా రైతాంగానికి రుణాలు ఇవ్వాలని, తొలకరి కంటే ముందే వ్యవసాయ ప్రణాళికను సిద్ధం చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏలాంటి ప్రకటన ఇంతవరకు రాలేదన్నారు. ప్రతి సంవత్సరం నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల బెడదతో రైతు నష్టపోతున్నారని, విత్తనాల, ఎరువులకొరతను నివారించుటకు రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తన, ఎరువుల కంపెనీలను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన విత్తనాలను సబ్సిడీతో రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా రైతులకు అందించాలని అన్నారు. అదేవిధంగా పిల్లి పెసర, జిలుగు, జనుము వంటి పచ్చిరొట్ట ఎరువులను అందించి సాగుకు ముందు



గానే స్వామినాథన్ సిఫారసుల ప్రకారం పంటలకు మద్దతు ధరలను ప్రకటించాలని, సమగ్ర పంటల బీమాను అమలు చేసి నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిర్రా యకన్న, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు గోడిశాల మనోజ్, మండల నాయకులు యాకసాయిలు, బాణోత్ సర్వన్, కొమురయ్య, పెంటయ్య, ఐలయ్య, సాయన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనాల కోసం పొరుగు ప్రాంతాలకు...

నందిగామకు ప్రయాణమైన రైతులు

రైతుల పరుగులు..!?

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో రైతులకు నకిలీ విత్తనాల భయం మొదలైంది. ఈ నేపథ్యంలో రైతులు విత్తనాల కోసం నందిగామకు పరుగులు తీస్తున్న పరిస్థితి నెలకొంది. మరిపెడ మండలం చుట్టూ పొరుగు జిల్లాలు ఉండడంతో ఏ జిల్లా నుండి ఏ నకిలీ విత్తనాలు వస్తాయో..? అని రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే ఒక దశ వర్షాలు పడి పోగా మృగశిరకార్త వెళ్ళిన తర్వాత వర్షాలు వచ్చే పరిస్థితి ఉన్న నేపథ్యంలో రైతులు దుక్కులు దున్ని విత్తనాలు నాటడానికి సిద్ధం చేస్తున్నారు. ఈ లోపు నాణ్యమైన విత్తనాలు ఎక్కడున్నా తెచ్చుకోవాలని రైతులు ఆరాటపడుతున్నారు. అయితే విత్తనాలలో కల్తీ విత్తనాలు బెడద మొదలు కావడంతో ఏ విత్తనాలు నమ్మాలో..? ఏవిత్తనాలను నమ్మకూడదో..? తెలియని పరిస్థితిలలో రైతులు అయోమయానికి గురవుతున్నట్లు పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మరిపెడ మండలంలోని తానంచర్ల శివారు ప్రాంతాలలో ఉన్న వాల్యతండా, కోటియా తండా, అజ్మీరతండా, దక్కతండా, ఏటిగడ్డతండా, మూల మర్రితండ, చోక్లతండా తదితర ప్రాంతాలకు చెందిన రైతులు నందిగామలో నాణ్యమైన విత్తనాలు ఉన్నట్లు కొంతమంది ఏజెంట్లు ఇచ్చిన సమాచారం మేరకు పత్తి, మిర్చి గింజలు, తదితర నాణ్యమైన మందులు నందిగామలో లభిస్తున్నట్లు పుకార్లు రావడంతో రైతులు నందిగామకు పరుగులు పెడుతున్నట్లు తెలిసింది. వాహనాలు కిరాయికి తీసుకొని సద్ది మూట కట్టుకొని విత్తనాల కోసం రైతులు గాలింపు చర్యలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అక్కడికి వెళ్లిన రైతులకు వాహన కిరాయిలు, భోజనం వసతి, మార్గమధ్య ఖర్చులు, ఆయా కంపెనీలు ఇస్తున్నట్లు సమాచారం.ఇంత జరుగుతున్న వ్యవసాయ శాఖఅధికారులు ఆయా గ్రామాలలో రైతు సదస్సులు పెట్టి రైతులకు అవగాహన కల్పించడంలో విఫలమైనట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో ఉన్న ఫెర్టిలైజర్ షాపులలో మొక్కుబడిగా తనిఖీలు నిర్వహిస్తున్నారని నకిలీ మందులు నకిలీ విత్తనాలు ఏజెంట్ల ద్వారా గ్రామాల్లోనికి, శివారు తండాలలోకి చేరుతున్నట్లు సమాచారం. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం అధికారులకు అలవాటైందని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఫెర్టిలైజర్ షాపులకు అధికారులు పర్మిషన్‌ను ఇస్తున్నారని కొత్తగా షాపు పెట్టినవారు నకిలీ విత్తనాలు విక్రయించడానికి అవకాశాలు ఉంటాయని అవగాహన కలిగిన రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేలుకొని నకి




లీ విత్తనాలపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

గుర్తింపు లేని విత్తనాలను నమ్మకండి : భూక్యా వీరాసింగ్, వ్యవసాయ శాఖ అధికారి



రైతులు నందిగామ, గుంటూరు తదితర ఇతర ప్రాం తాల నుండి వస్తున్న విత్తనాలను నమ్మొద్దని మరిపె డ మండల వ్యవసాయ అధికారి భూక్యా వీరాసింగ్ రైతులకు సూచించారు. రైతులు విత్తనాల కోసం ఇతర ప్రాంతాలకు వెళుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, రైతులు ఏలాంటి అపోహలకు గురికాకుండా వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని కోరారు. లోకల్‌గా ఉన్న విత్తనాలను ఏ విత్తనాలు నాటిన మొక్క వస్తుందని అనవసరంగా బ్రోకర్లు చెప్పిన మాటలు విని ఇతర ప్రాంతాలకు వెళ్ళొద్దన్నారు. క్యు ఆర్ కోడ్ స్కానింగ్ చేసి విత్తనాల నాణ్యతను గుర్తించాలని రైతులను కోరారు. బిల్లు తీసుకొని లాట్ నెంబర్ వెయ్యాలన్నారు. ఇప్పటికే అన్ని గ్రామాలలో గ్రామీణ విస్తరణ వ్యవసాయ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేగాక అన్ని గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. రైతులకు ఏమైనా అనుమానాలు ఉంటే ఏఈఓలు అందుబాటులో ఉంటారని లేదా మండల స్థాయి అధికారులను సంప్రదించాలని కోరారు.



'కారు' దిగుతున్న జెడ్పీటీసీలు..! బలహీన పడుతున్న బీఆర్ఎస్..!

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో జెడ్పీటీసీలు కారు దిగుతున్నారు. తమను గెలిపించిన పార్టీకి రాం...రాం... చెప్పి భవిష్యత్తు వెతుక్కుంటున్నారు. మరి కొంతమంది కారు దిగి కాంగ్రెస్, బీజేపీలో చేరిపోయారు. జిల్లాలో కొంతమంది జెడ్పీటీసీల భవిష్యత్తు అయోమయంగా మారింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పోవడంతో జెడ్పీటీసీలు తాము భవిష్యత్తులో గెలుస్తామో..? లేదో..? అనే అయోమయంలో కొట్టు మిట్టాడుతున్నారు. మరి కొంతమంది బీఆర్ఎస్‌కు దూరమై కాంగ్రెస్‌లో చేరలేక సొంత పనులు చూసుకుంటున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన జెడ్పీటీసీలు...

మహబూబాబాద్ జిల్లాలో గార్ల, కురవి, చిన్నగూడూరు జెడ్పీటీసీలు కాంగ్రెస్‌లో చేరారు. గార్ల జెడ్పీటీసీ గత అసెంబ్లీ ఎన్నికల ముందు మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీ ఎన్నికల ముందు చిన్న గూడూరు, కొరివి జెడ్పీటీసీలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

బీజేపీలో చేరిన జెడ్పీటీసీ....

డోర్నకల్ నియోజకవర్గంలోని నరసన్నపేట మండల జెడ్పీటీసీ బిజెపిలో చేరారు. గత అసెంబ్లీ ఎన్నికలలో నర్సంపేట జెడ్పీటీసీ సభ్యురాలు డోర్నకల్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు.

బీఆర్ఎస్ పొమ్మంది... కాంగ్రెస్ వద్దంది...

మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళి గెలుపొందడం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో బీఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరడానికి సంసిద్ధమయ్యారు.కొంతమంది జెడ్పీటీసీలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావద్దని ఆంక్షలు విధిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కాంగ్రెస్‌లో చేరితే వారి పెత్తనం కొనసాగుతుందని కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ అధిష్టానం గేట్లు మూసివేసినట్లు తెలుస్తుంది.

దాంతో బీఆర్ఎస్ ఉండలేక... కాంగ్రెస్‌లో చేరలేక... కొంతమంది జెడ్పీటీసీలు అయోమయంగా ఉన్నారు. ఇదే క్రమంలో మాజీ జెడ్పీటీసీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు ఒకరు గత ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడంతో బీఆర్ఎస్ పార్టీ ఆయనను సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. ఆయన బహిరంగంగానే ప్రెస్‌మీట్ పెట్టి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రకటించారు. అయితే కాంగ్రెస్ నాయకులు ఆయన చేరికను వాయిదా వేసినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఆయన బీఆర్ఎస్‌కు దూరమై ఈ కాంగ్రెస్‌లో చేరలేక మధ్యస్థంగానే ఉన్నారు.

సొంత పనులు చూసుకుంటున్న ప్రజా ప్రతినిధులు...

మరి కొంతమంది ప్రజా ప్రతినిధులు పార్టీని వీడలేక కాంగ్రెస్‌లో చేరే అవకాశం రాక పార్టీకి దూరంగా ఉంటూ సొంత వ్యాపారాలు పనులు ఉద్యోగాలు చూసుకుంటున్నారు. ఇదే క్రమంలో ఒక జెడ్పీటీసీ సభ్యురాలు పూర్తిగా బీఆర్ఎస్ పార్టీకి దూరమై సొంత వ్యాపారం చూసుకుంటున్నారు. మరొక జెడ్పీటీసీ సభ్యురాలు ఉన్నత విద్యావంతురాలు కావడంతో పార్టీకి దూరంగా ఉంటూ మరొక ఆసుపత్రిలో ఉద్యోగంలో చేరారు. మరో జెడ్పీటీసీ సభ్యురాలు పార్టీకి పూర్తిగా దూరమై కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధం అయ్యారు. తన మద్దతు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. రేపో మాపో కాంగ్రెస్‌లో చేరుతామని అనుకునే క్రమంలో స్థానిక ఎమ్మెల్యే వర్గీయులు పార్టీలో చేరడానికి ససేమిరా అంటున్నారు.

మరో జెడ్పీటీసీ సభ్యుడు పార్టీకి అంటి ముట్టనట్లుగా ఉంటూ సొంత పనులు చూసుకుంటున్నారు. మరో జెడ్పీటీసీ సభ్యులు తనకు అత్యంత సన్నిహితుడు వ్యాపార భాగస్వామి అయిన మాజీ ప్రజాప్రతిని అండదండలతో కాంట్రాక్ట్ పనిలో మునిగి తేలుతున్నారు. మొత్తంగా మెజార్టీ జెడ్పీటీసీ సభ్యులు బీఆర్ఎస్ పార్టీకి దూరం అవుతున్నారు. కొంతమంది తన భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌లో చేరుతుండగా మరి కొంతమంది చేరడానికి సిద్ధమవుతుండగా ఇంకొంతమంది బీఆర్ఎస్‌లో ఉండలేక కాంగ్రెస్‌లో చేరలేక రాజకీయాలకు దూరం అవుతున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ క్రమక్రమంగా బలహీన పడుతుంది అని చెప్పక తప్పదు.

పబ్లిక్ గార్డెన్‌లో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ఫలితాలు

నవతెలంగాణ-సుబేదారి

పబ్లిక్ గార్డెన్‌లో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా లోకసభ ఫలితాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం ప్రజల సౌకర్యార్థం హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్‌లో లోక్ సభ ఎన్నికల ఫలితాలు ఎప్పటికప్పుడు తెలియజేయటానికి పెద్ద ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసీఐ నుంచి నేరుగా ప్రసారం చేయడానికి లింక్ ఏర్పాటు చేసినట్లు, దీని ద్వారా తెలంగాణతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు తెలియజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం | జూన్ 4, 2024 | www.navatelangana.com

రోడ్లపై పడిన చెట్లను తొలగించిన పోలీసులు

నవతెలంగాణ-చిట్యాల



ఆదివారం సాయంత్రం కురిసిన బారి వర్షం ఈదురు గాలులు గాలివానకు రోడ్డుపై విరిగిన చెట్లను తొలగించడం కోసం చిట్యాల పోలీసుల ఆధ్వ ర్యంలో సోమవారం మరమ్మత్తులు చేపట్టారు. ఈ సంద ర్భంగా మండలంలోని కొత్తపేట-చల్లగరిగె గ్రామాల మధ్య గల రోడ్డుకు ఇరువైపులా ఉన్న 15చెట్లు విరిగి రోడ్డు మీద పడిపోవడంతో కొత్తపేట, చల్లగరిగ గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారాన్ని తెలుసుకున్న చిట్యాల ఎస్ఐ జి శ్రావణ్‌కుమార్ కానిస్టేబుల్ లాల్‌సింగ్‌ను అక్కడికి పంపించి జేసీబీ సాయంతో విరిగి పడిన చెట్లను తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వర్ష కాలం సమీపించడంతో భారీగా వర్షాలు పిడుగులు పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉండగా కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లలో ఉండొద్దని, తడిగా ఉన్నప్పుడు విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని సూచించారు.

రాష్ట్ర అవతరణ దశాబ్ది ముగింపు ఉత్సవాలు

గండ్ర జ్యోతి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్



భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గెం వెంకట రాణి సిద్దు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ సమావేశ మందిరంలో భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి జన్మదిన వేడుకలను కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. వంద పడకల ఆసుపత్రిలో పేషంట్స్‌కు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, భూపాలపల్లి పట్టణ జిల్లా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



గాలి,వాన బీభత్సంతో విరిగిన కరెంట్ పోల్స్

విద్యుత్ శాఖకు భారీ నష్టం

పరిశీలించిన విద్యుత్ చీఫ్ మేనేజర్ మధుసూదన్

నవతెలంగాణ-చిట్యాల

గత రాత్రి గాలీవాన, పిడుగుల బీభత్సంతో మండల వ్యాప్తంగా భారీ నష్టం వాటిల్లింది. మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ పోల్స్, పిడుగు పాటుకు పశువులు గాలివానకు చెట్లు విరిగి రోడ్లపై పడి బారినష్టం వాటిల్లినట్టు అధికారులు అంచనా వేశారు. మండలవ్యాప్తంగా విద్యుత్ పోల్స్ తీగలపై చెట్లు విరిగి పోవడంతో భారీ నష్టం వాటిల్లినట్లు అధికారులు పేర్కొన్నారు. విద్యుత్ చీఫ్ జనరల్ మేనేజర్ హెఆర్‌డీ మధుసూదన్ సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో సందర్శించి విద్యుత్ నిలిచిపోయిన గ్రామాల్లో మరమ్మతులు చేపట్టి విద్యుత్ పునరుద్ధరించాలని అధికారులకు సూచించారు. గాలీవానకు చెట్లు విరిగిపోవడం, విద్యుత్ లేకపోవడంతో విరిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎక్కువగా చిట్యాల, మండల కేంద్రంలోని గిద్దె ముత్తారం, చిట్యాల,గోపాలపూర్, క్రోసూరుపల్లి గ్రామాలలో నష్టం జరి గిందని అన్నారు. విద్యుత్ నిలిచిపోయిన గ్రామాలకు తక్కువ సమ యంలోనే పునరుద్ధరణ కార్యక్రమాలు చేపట్టి విద్యుత్ సరఫరా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్ఈ మన్సూర్‌నాయక్, ఏడి శ్రీనివాస్, రేగొండ ఏఈ కనకయ్య, లైన్‌మెన్ రవీందర్ పాల్గొన్నారు.



శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈ నెల 14,15తేదీల్లో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శామిక భవనంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పాలక వర్గాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. 2020లో జిల్లా సమగ్ర అభివద్ధి కోసం, కరోనా కాలంలో 11మండలాల్లో పార్టీ 450కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించిందని గుర్తు చేశారు. పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు, సింగరేణి బొగ్గు రంగం రక్షణ కోసం, రైతుల గిట్టుబాటు ధర, పెంచిన పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, మహిళ, యువజన, విద్యార్థి, దళిత, గిరిజన, సమస్యల సాధన కోసం పోరాడిందని అన్నారు. ఉద్యోగుల సమ్మెల పరిష్కారానికి, వికలాంగులు, పెన్షన్ దార్ల సమస్యల సాధన కోసం పోరాడిందని తెలిపారు. జిల్లాలో రైల్వే మార్గం ఏర్పాటు చేయాలని, జిల్లాలో సాగునీరు, తాగునీరు సమస్య పరిష్కరించాలని సమరశీల పోరాటాలు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమగ్ర అభివద్ధికి పోరాడుతున్న సీపీఐ(ఎం)ను ఆదరించి విరాళాలు ఇచ్చి జూన్ 14, 15జరిగే రాజకీయ శిక్షణ తరగతుల జయప్రదానికి, భవిష్యత్ పోరాటాలకు ఆర్థిక, హార్దికంగా సహకరించాలని కోరారు.



లోక్‌అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణబాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా జూన్ 8న జరుగుతున్న డైలీ లోక్‌అదాలత్‌లను వినియోగించుకొని కేసులను పరిష్కారం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు సూచించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్‌అదాలత్, డైలీ లోక్‌అదాలత్‌లను పురస్కరించుకొని న్యాయవాదులతో సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తిగారు మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు కోర్టు ప్రాంగణాల్లో ప్రతీరోజూ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నామని న్యాయవాదులు ఈ అవకాశాన్ని వినియోగించుకోని కక్షిదారులను రాజీ కుదుర్చి కేసులను పరిష్కారం చేసుకోవాలని తెలిపారు. ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేయాలని అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని ప్రజల్లో నింపాలని సూచించారు. ఈ సమావేవంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాంరెడ్డి, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్లా మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, పోక్సో కోర్టు స్పెషల్ పిపి విష్ణువర్ధన్‌రావు, అడిషనల్ పిపి రఫీక్, న్యాయవాదులు పాల్గొన్నారు.

శ్రీ నారాయణ హై స్కూల్ విద్యార్థి ప్రతిభ

టీఎస్ పాలీసెట్ ఎంపీసీ స్ట్రీమ్‌లో స్టేట్ 58వ ర్యాంకు

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హై స్కూల్ విద్యార్థి టీఎస్ పాలీసెట్-2024 ఫలితాల్లో సాయిచరణ్ ఎంపీసీ స్ట్రీమ్‌లో స్టేట్ 58వ ర్యాంకు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ భానుచందర్, కరస్పాండెంట్ స్రవంతి, డైరెక్టర్ రవి తెలిపారు. నగరంపల్లి గ్రామానికి చెందిన సాయిచరణ్ టీఎస్ పాలీసెట్ పరీక్షలు రాయగా తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో 58 ర్యాంక్ సాధించినట్లు ఆయన తెలిపారు భూపాలపల్లిలో ఇదే అతిపెద్ద ఘనతని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థి సాయిచరణ్‌కు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.

నకిలీపై నజర్

- కల్తీ విత్తనాలపై ప్రత్యేక దృష్టి
- విత్తన దుకాణాల్లో సోదాలు
- వానాకాలం
- పంటలకు రైతులు సన్నద్ధం
- లక్ష ఎకరాలలో పత్తి సాగు

నవతెలంగాణ-భూపాలపల్లి

వాతావరణ శాఖ సూచనల ప్రకారం గతేదాదికంటే ఈ ఏడాది పదిరోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించ నున్నాయి. అందువల్ల వర్షాలు ముందుగానే వచ్చే అవకాశం ఉంది. తొలకరి సైతం ప్రారంభ మవుతుంది. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తున్నారు. అయితే దీన్ని ఆసరాగా చేసుకుని నకిలీ విత్తనాలు, ఎరువులను రైతులకు అమ్మేందుకు నకిలీగాళ్లు సిద్ధమయ్యే అవకా శాలున్నాయి. కొంతమంది సిద్ధమయ్యే అవకాశాలు ఉన్నాయి. దీంతో వ్యవసాయ శాఖ, టాస్క్ ఫోర్స్, పోలీస్ అధికారులు జిల్లాలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాలపై దాడులు చేస్తున్నారు. నకిలీ విత్తనాలు, పురుగు మందుల నివారణ కోసం ప్రత్యేక దష్టి సారిస్తున్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్ సైతం ఎరువుల షాపుల్లో తనిఖీలు చేపడుతున్నారు.

జిల్లాలోని పలు మండలాల్లో విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో వ్యవసాయశాఖ, టాస్కోఫ్టర్స్, పోలీస్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా కాలం చెల్లిన విత్తనాలు, పురుగు మందులు అమ్మితే చర్యలు తీసుకునేందుకు వ్యవసాయశాఖ సమాయత్తం అవుతోంది. మరో 10రోజుల్లో వ్యవసాయ పనులు మరింత జోరందుకోనున్నాయి. తొలకరి వానలు కురుస్తుండటంతో రైతులు విత్తనాలు, ఎరువులను కొనే బిజీలో ఉన్నారు. అయితే వ్యాపారులు రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని నకిలీవి అంటగట్టే అవకాశం ఉండటంతో ఈలోపే పోలీసులు, వ్యవసాయశాఖ సమన్వయంతో దాడులు నిర్వహిస్తున్నారు.

లక్ష ఎకరాలలో పత్తి సాగు...

జిల్లాలో గతేడాది 1లక్షా11వేల ఎకరాలలో వరి సాగు అయింది. ఈ ఏడాది లక్షా5వేల ఎకరాలలో వరి, 18వేల ఎకరాలలో మిరప, లక్ష ఎకరాలలో పత్తి పంట సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు.

జిల్లాలో 315 ఎరువుల దుకాణాలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 12మండలాలలో మొత్తం 315ఎరువుల దుకాణాలు ఉన్నాయి. జిల్లాకు 43వేల పత్తి విత్తనాల పాకెట్స్ వచ్చాయి. వాటిలో 3వేల పాకెట్స్ విక్రయించారు. ఇంకా 40వేల పాకెట్స్ అందుబాటులో ఉన్నాయి. అదనంగా 50 వేల పాకెట్స్ తెప్పిస్తున్నట్లు



అధికారులు తెలిపారు. దీంతో పాటు ఇప్పటి వరకు 1300 క్వింటాళ్ల వరి విత్తనాలను విక్రయించినట్టు అధికారులు తెలిపారు.

ఇతర జిల్లాల నుంచి సరఫరా

ప్రతీ ఏడాది చుట్టు పక్క జిల్లాల నుంచి జిల్లాకు నకిలీ పురుగు మందులతో పాటు, హెచ్‌టీ కాటన్ విత్తనాలు సరఫరా అవుతున్నాయి. జిల్లాలోని మండ లాలకు మహారాష్ట్ర, వరంగల్, ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి దుకాణాదారులు రైతులకు వీటిని అంటగడుతారు. కొంతమంది బడా రైతులు ఎక్కువ మొత్తంలో నిషేధిత పత్తి విత్తనాలు తెప్పించి చిన్న, సన్నకారు రైతులకు అమ్ముతున్నారు. వీరితో పాటు గ్రామాల్లో విత్తన దళారులు వచ్చి రైతులకు వీటిని అంటగడుతున్నారు.

జిల్లాలో ఎరువుల దుకాణాలపై దాడులు...

నకిలీ విత్తనాల నిర్మూలనకు జిల్లాలోని ఆయా మండలాల్లో ఎరువల దుకాణాలపై టాస్క్ ఫోర్స్, వ్యవ సాయ శాఖ, పోలీసులు అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. ప్రధా నంగా గత నెల 31న భూపాలపల్లి మండలం రూరల్ గ్రామాలలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై ప్రసాద్ ఎరువుల షాపులపై దాడులు నిర్వహించారు. గత నెల 28న జిల్లా కేంద్రంలోని ఎరువుల దుకాణాలలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు తనిఖీలు నిర్వహించారు. ఇదిలా ఉంటే గత నెల 30న జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా కేంద్రంలోని శివసాయిబాబా ఎరువుల షాపును తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.

88 క్వింటాళ్ల అనుమతి లేని విత్తనాలు పట్టివేత...

గత నెల 29వ తేదీన క్వింటాళ్ల విత్తనాలను పట్టుకున్నారు. భూపాలపల్లి మండలంలోని ఆజాంనగర్ గ్రామంలో అనుమతి లేని విత్తనాలను నిల్వ చేయడంతో 220 బ్యాగులలో 88 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను భూపాలపల్లి పోలీసులు స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు : భవేష్ మిశ్రా (జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్)



జిల్లా వ్యాప్తంగా లైసెన్స్ కలిగిన 315విత్తన, ఎరువులు దుకాణాలున్నాయి. రైతులు విత్తనాలు లైసెన్స్ కలిగిన దుకాణాలు నుండి మాత్రమే కొనుగోలు చేసేలా అవగాహ కల్పిస్తున్నాం. కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పని సరిగా రైతులు రశీదు తీసుకుని జాగ్రత్తగా భద్రపరచాలి. జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల ఏర్పాటు చేసిన ద్వారా టాస్క్ ఫోర్స్ కమిటీలు విత్తన, ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఎలాంటి విత్తనాల కొరత లేదు. విత్తనాల కొరత ఉన్నట్టు వచ్చే అపోహలను నమ్మొద్దు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తున్నాం.

అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడొద్దు

మృతుడి కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందేలా కృషి చేస్తా

ములుగు జిల్లా ఎస్పీ శబరీష్

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)



ములుగు జిల్లా వాజేడు మండలం కొంగల గ్రామ సమీపంలో జరిగిన మందు పాతర పేలుడు సంఘటనలో జగన్నాథపురం గ్రామానికి చెందిన ఇల్లందుల ఏసు అనే వ్యక్తి సోమవారం మృతి చెందాడు. అతని మృతదేహాన్ని ఏటూరునాగారంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ హుటాహుటిన ఏటూరునాగారం చేరుకొని మతదేహాన్ని పరిశీలించి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. జరిగిన నష్టం పట్ల వారి కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ ఓదార్చారు. ఈ దుశ్చర్యను మావోయిస్టులు కేవలం వారి ఉనికిని చాటుకోవడానికి మాత్రమే పాల్పడ్డారని తెలిపారు. మావోయిస్టులపై, వారికి సహకరించే సానుభూతిపరులపై తప్పకుండా చట్టపరంగా అనతికాలంలోనే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమాయకుల ప్రాణాలను బలిగొంటున్న మావోయిస్టులకు సరైన గుణపాఠం నేర్పించాలని, వారికి ఎవరూ ఆశ్రయం కల్పించొద్దని సూచించారు. అనుమానిత వ్యక్తులు తమ గ్రామాలలో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార్, ఎస్సై వెంకటేశ్వర్లు ఎస్సై కష్ణ ప్రసాద్ ఎస్ఐ తిరుపతిరావు పాల్గొన్నారు.

'మహాలక్ష్మి' కోసం మహిళల నిరీక్షణ ?

రూ.2,500 హామీ ఏమాయే..!

మార్గదర్శకాలను సిద్ధం చేయని ప్రభుత్వం

త్వరగా అమలు చేయాలని కోరుతున్న అతివలలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



అర్హులైన మహిళలకు ప్రతి నెల రూ.2,500 చొప్పున ఆర్థికసాయం అందించడానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకం అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా పచ్చజెండా ఊపలేదు. ఫలితంగా ఈ పథకం కింద సాయం కోసం ఎంతో మంది మహిళలు నిరీక్షిస్తున్నారు. ప్రధానంగా ఆసరా పథకం కింద పింఛన్ అందుకోలేని మహిళలు తమకు మహాలక్ష్మి సాయం కొండంత అండగా ఉంటుందని ఆశతో ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మి పథకం కింద ప్రతినేలా ఆర్థిక సాయం అందించడం ఒకటి. 2024-25సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆరు గ్యారంటీల కోసం ప్రభుత్వం రూ.53.196కోట్లను కేటాయించింది. ఆసరా కింద మండలంలో మొత్తం మహిళ ఓటర్లు 11,230 ఉన్నారు. ఇందులో 16,40 మంది వితంతువులు, 34మంది ఒంటరి మహిళలు, 180 వికలాంగులు, 789 వృద్ధాప్య మహిళలు ప్రతి నెలా పింఛన్లు అందుకుంటున్నారు. ఆసరా పింఛన్లు అందుకోలేని మహిళలు మహాలక్ష్మి సాయం ద్వారా లబ్ది పొందవచ్చని భావిస్తున్నారు. ఇప్పటి వరకు మార్గదర్శకాలను రూపొందించకపోవడంతో మహాలక్ష్మి సాయం ఎంతమందికి వస్తుంది, ఎవరు అర్హులు అనే విషయం తేలుతుంది. అసలు మహాలక్ష్మి పథకం అమలు చేస్తారా లేదా అనే అంశంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు క్షేత్రస్థాయిలో ఎలాంటి సర్వేలు జరపకపోవడం, అర్హుల ఎంపికకు చర్యలు తీసుకోకపోవడంతో పథకం అమలుపై నీలినీడలు కమ్ముకున్నాయి. పార్లమెంట్ ఎన్నికల తంతూ ఎలాగూ ముగిసి పోయింది. మరో నాలుగైదు రోజుల్లో కోడ్ ఎత్తివేసే అవకాశం ఉంది. ఇప్పటికైనా మహాలక్ష్మి సాయంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని పలువురు మహిళలు కోరుతున్నారు.

ప్రజల ఫిర్యాదులను పరిష్కరించాలి: ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి 11ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఆయా ఫిర్యాదులను సంబంధిత పోలిసు అధికారులకు పంపించారు. వాటిని పరిశీలించి బాధితులకు సత్వర న్యాయం చేయాలని ఆదేశించారు. ఆయా ఫిర్యా దుల పురోగతిని తనకు తెలపాలని ఎస్పీ సూచించారు.



ఆత్మహత్య యత్నానికి పాల్పడిన వృద్ధుడిని కాపాడిన పోలీసులు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జీవితంపై విరక్తి చెందిన ఓ వృద్ధుడు సోమవారం కాళేశ్వరంలోని గోదావరినదిలో ఆత్మహత్య చేసుకునేందుకు వచ్చినట్టు తెలుసుకున్న పోలీసులు అతని వద్దకు చేరుకుని వృద్ధుడిని ఆత్మ హత్య చేసుకోకుండా కాపాడారు. కాళేశ్వరం ఎస్సై భవానీసేన్ వివరాలు తెలిపారు. భూపాలపల్లికి చెందిన ఈగ లక్ష్మీనారాయణ (85) కొడు కులు పోషిస్తలేరని జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య యత్నానికి యత్నించినట్టు తెలిపారు. వృద్ధుడి కొడుకులను పోలీసు స్టేషన్‌కు పిలిపించుకుని కౌన్సెలింగ్ నిర్వహించినట్టు చెప్పారు.



బాధిత కుటుంబానికి 'జ్వాలా ట్రస్టు' ఆర్థికసాయం

నవతెలంగాణ-తాడ్వాయి

ఇల్లు కూలిన నిరుపేద ఆదివాసి కుటుంబానికి జ్వాల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ రూ.5వేలు ఆర్థికసాయం, 25కేజీల బియ్యం అందజేశారు. కొద్దిరోజుల క్రితం కురిసిన వానలకు మండలంలోని దామెరవాయి గ్రామానికి చెందిన పూనెం కష్ణ రేకుల ఇల్లు కూలిపోయింది. రేకులు అన్ని విరిగిపోయాయి. గ్రామస్తుల ద్వారా తెలుసుకొన్న మంగపేట మండలానికి చెందిన జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ వచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించి, బాధితుల కుటుంబానికి 5000 రూపాయలు 25 కేజీల బియ్యం సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ మాట్లాడుతూ పేదవారికి నిరంతరం జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్, సభ్యులు కార్తీక్, అప్పాజీ తిరుపతి, ఇటుకారి కష్ణ, మోరే బిక్షపతి, బాగెకోటేష్, నాగేశ్వర్ పాల్గొన్నారు.



పేద కుటుంబాలకు అండగా ఉంటాం

శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ చైర్మెన్ నాగ రమేష్

నవతెలంగాణ-మంగపేట

ఏ ఆసరాలేని నిరుపేద కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటామని శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ అన్నారు. మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల లక్ష్మీనర్సాపూర్ గ్రామానికి చెందిన ఈసం రామనాథం ఇటీవల అనారోగ్యంతో మతి చెందాడు. కాగా మతుని కుటుంబాన్ని సోమవారం శ్రీరామకష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు పరామర్శించారు. కుటుంబ పెద్దను కోల్పోయి కన్నీరు మున్నీరు అవుతున్న రామనాథం కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ట్రస్టు చైర్మన్ నాగ రమేష్ రూ.5వేల ఆర్థిక సాయాన్ని ఆ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా నాగరమేష్ మాట్లాడుతూ ఎవరూ ఆపదలో ఉన్నా స్పందించి సాయం అందించేందుకు తాము సిద్ధమని, తమ పరిధిలో వీలైనంత సాయం చేస్తామని తెలిపాడు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, ఇందారపు రమేష్, మునిగెల మహేష్, కొమరం శివాజీ , మూగబోయిన శివ గ్రామ పెద్దలు కుర్సం విష్ణుమూర్తి, పుల్లయ్య, శ్రీను, సాంబయ్య గ్రామ యువజన సభ్యులు కొమరం పుల్లారావు, కుర్సం నరేష్, ప్రకాష్, రాఖేష్, రాంబాబు పాల్గొన్నారు.

కార్మిక సంఘం సీనియర్ నాయకుడు మృతి

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కమలాపురం బిల్ట్ కర్మకారంలో సీనియర్ కార్మికునిగా కార్మిక నాయకునిగా సేవలందించిన చాతరాజు చొక్కారావు సోమవారం ఉదయం హైదరాబాదులో గుండెపోటుతో మరణించినట్లు కార్మిక వర్గాలు తెలిపాయి. బిల్ట్ కర్మాగారం అభివద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తూ కార్మిక నాయకునిగా ఎదిగిన చొక్కారావు టీఎన్టీయూసీ పగ్గాలు చేపట్టి కార్మికుల కోసం కార్మిక సంక్షేమం కోసం నిర్విరామ కషి చేశాడు. కర్మాగారం మూత పడిన తర్వాత హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. కొంతకాలంగా కార్మికులకు దూరంగా ఉన్నప్పటికీ కార్మికులకు యాజమాన్యానికి మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కషి చేస్తూనే ఉన్నారు. చొక్కారావు మతి పట్ల ఐఎన్టీయూసీ, సీఐటీయూ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు కమలాపురం గ్రామస్తులు రాజకీయ ప్రముఖులు తమ సంతాపాన్ని తెలిపారు.



నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులందరిని ప్రభుత్వం ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని ఎడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఆదివారం కురిసిన వర్షానికి నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ రెండు నెలలుగా కొనుగోళ్లు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల తెచ్చిన ధాన్యాన్ని కొనకుండా రెండు నెలలుగా అక్కడే ఉంచడంతో వర్షానికి ధాన్యం తడిసి ముద్దయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో కలిసి ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

ముగిసిన సమ్మర్ బాల్ బ్యాట్మింటన్ కోచింగ్

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బాల్ బ్యాట్మింటన్ సమ్మర్ కోచింగ్ నేటితో ముగిసినట్లు కోచ్ మామిడిశెట్టి రవీందర్ తెలిపారు. రెండు నెలల పాటు అండర్-18 విద్యార్థిని విద్యార్థులకు కోచింగ్ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కోచింగ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఆదివారం కూడా కోచింగ్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.